CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 71 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | సోమవారం 17 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 71 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | MON 17 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే

# అది రాజ్యాంగం వల్లే

- రాజ్యాంగంపై సదస్సులో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- ప్రధాని మోదీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు
- భారత్‌ను ప్రపంచంలో నంబర్ 1 చేయాలని మోదీ కృషి చేస్తున్నారు
- సీజేఐ జస్టిస్ గవాయ్ గొప్ప వ్యక్తి అని కొనియాడిన సీఎం
- సమాన ఓటు హక్కు అంబేడ్కర్ ఇచ్చిన వరం అని వెల్లడి
- 2047 నాటికి భారతీయులు ఉన్నత స్థాయికి చేరతారని ధీమా



పెన్ పవర్ డెస్క్:ఒకప్పుడు చాయ్‌వాలాగా జీవితం ప్రారంభించిన నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే అందుకు కారణం భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం – 75 సంవత్సరాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా, జస్టిస్ గవాయ్ సీజేఐగా, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏపీ హైకోర్టు సీజేగా తమ విధులను నిర్వర్తిస్తున్నామంటే అదంతా రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశమేనని పేర్కొన్నారు.సీజేఐ జస్టిస్ గవాయ్‌పై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతం నుంచి వచ్చారని గుర్తుచేశారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ఆయన ఎంతో నిరాడంబరంగా ఉంటారని, ఎల్లప్పుడూ సమానత్వానికి ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. "జస్టిస్ గవాయ్ చాలా మంచి మనసున్న వ్యక్తి. ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే గొప్ప తీర్పులను ఆయన వెలువరించారు" అని చంద్రబాబు అన్నారు.భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని అనేక దేశాలు యువత కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. కానీ, మన దేశంలో ఆ సమస్య లేదు. అపారమైన మానవ వనరులు మన సొంతం. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం లో మార్పు వచ్చింది. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అత్యంత ప్రభావశీల శక్తిగా ఎదుగుతారన్న నమ్మకం నాకుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సమాజంలో తప్పులు జరిగినప్పుడు వాటిని సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో న్యాయవ్యవస్థ పాత్ర అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఆధునిక కాలంలో సోషల్ మీడియా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..



## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?

- ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ
- పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన
- రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి
- కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ (CAG) విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 ఆర్థిక సంవత్సరం

వివరాలు 2లో..



### పవన్ కల్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో ఆలోచన మొదలైంది

- హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు
- మతం మారిన వారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత

వివరాలు 2లో..



### బీహార్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేదెప్పుడంటే..!

- పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం
- మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!
- సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలి సిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువ డగా, ప్రస్తుతం

వివరాలు 2లో..

## స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరిస్తున్నారు

- విశాఖ ఉక్కుపై అపోహలు సృష్టించొద్దన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నది ఎన్డీయే ప్రభుత్వమేనని ఉద్ఘాటన
- ఉక్కు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తూ ప్రజలను, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానిని లాభాల బాట పట్టించేందుకే చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, "నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## నా సోదరిని అవమానిస్తే ఊరుకోను: తేజ్ ప్రతాప్ యాదవ్ వార్నింగ్





- లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు
- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన
- చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్
- కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక
- సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు
- ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు

పెన్ పవర్ డెస్క్:బీహార్ రాజకీయాల్లో కీలకమైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. లాలూ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి

వివరాలు 2లో..


## తిరుమల శ్రీవారి సేవల ఫిబ్రవరి కోటా... పూర్తి షెడ్యూల్ ఇదే!



- 2026 ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి దర్శన, సేవల కోటాను ప్రకటించిన టీటీడీ
- నవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్ నమోదు ప్రక్రియ ప్రారంభం
- నవంబర్ 21న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, వర్చువల్ సేవల టికెట్ల విడుదల
- వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక దర్శన టోకెన్లు 24న అందుబాటులోకి
- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, గదుల కోటాను నవంబర్ 25న విడుదల చేయనున్న టీటీడీ
- అన్ని బుకింగ్‌లు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే చేసుకోవాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## నా పేరుతో వాట్సాప్‌లో మోసాలు.. జాగ్రత్తగా ఉండండి



- ఫొటోషూట్‌ల కోసం ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తి
- తాను వ్యక్తిగత నంబర్ నుంచి ఎవరినీ సంప్రదించనని అదితి స్పష్టం
- పనులన్నీ తన టీమ్ ద్వారానే జరుగుతాయని వెల్లడి
- ఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడవద్దని, అనుమానం వస్తే తన టీమ్‌కు చెప్పాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ నటి అదితి రావు హైదరి తన పేరుతో వాట్సాప్‌లో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని అభిమానులను, ఇండస్ట్రీ వర్గాలను హెచ్చరించారు. తన ఫొటోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకుని, ఓ గుర్తుతెలియని వ్యక్తి ఫొటోగ్రాఫర్లను సంప్రదిస్తూ ఫొటోషూట్‌ల గురించి మాట్లాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు.

వివరాలు 2లో..

## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం.. కొత్తవలసలో థీమ్ సిటీ

- విశాఖ అభివృద్ధిపై మంత్రి నారాయణ సమీక్ష
- వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచన
- జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

## రామోజీరావు ఒక వ్యక్తి కాదు, శక్తిమంతమైన వ్యవస్థ



- రామోజీ ఫిల్మ్‌సిటీలో ఘనంగా రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం
- రామోజీరావు జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాలు
- రామోజీరావు ఒక వ్యక్తి కాదు, శక్తి అని కొనియాడిన వెంకయ్యనాయుడు
- తెలుగు పోతే వెలుగు లేదంటూ మాతృభాష ప్రాధాన్యాన్ని వివరించిన మాజీ ఉపరాష్ట్రపతి
- జనహితమే జర్నలిజం అని నమ్మిన మహనీయుడు రామోజీరావు అని ప్రశంస

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బిందాస్ గా కూర్చుంటే.. అధికారం మళ్లీ దూరమవుతుంది భయ్యా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు బీహార్ ఎన్నికల ఫలితాలు వార్నింగ్ బెల్స్ లాంటివి. ఒకటి గమనించారా.. ఆంధ్రప్రదేశ్ లో 2024లో ఎన్నికలు తరహాలోనే బీహార్ లోనూ రెండో విడత ఒక్కసారిగా పోలింగ్ శాతం పెరిగింది. అదీ సాయంత్రం ఐదు గంటల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు క్యూ లైన్ లో నిలబడి ఎన్డీఏ అభ్యర్థులకు ఓటు వేశారు. ఏపీలోనూ మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది. అందుకే బీహార్ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ కూటమికి 202 స్థానాలు లభించాయి. అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. ఇక్కడ 2024 ఎన్నికల్లో వైసీపీకి కూడా కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వచ్చాయి. అందుకే జగన్ ప్రస్తుత ప్రభుత్వంపై వ్యతిరేకతతో తాను తిరిగి అధికారంలోకి వస్తానని కూర్చుంటూ మళ్లీ ఒకసారి బెంగళూరుకే పరిమితమవ్వాల్సి ఉంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

### ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా...

ఇప్పుడు బీజేపీ కూటమి ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా విజయం సాధిస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వంటి వాటిని వారు పెద్దగా పట్టించుకోరు. శాసనసభ ఎన్నికలపై సీరియస్ గా మోదీ నుంచి పార్టీ అగ్రనేతలందరూ దృష్టి పెడతారు. అప్పుడు కర్సయిపోయేది విపక్షంలో ఉన్నవారు మాత్రమే. ప్రభుత్వ వ్యతిరేకత తనకు అనుకూలంగా మారుతుందని భావించి జగన్ ఏ మాత్రం అలక్ష్యం వహించినా ఏపీలోనూ బీజేపీ బీహార్ వంటి స్ట్రాటజీనే అనుసరిస్తుంది. అందుకు ఎంత మాత్రం వెనకాడదు. చంద్రబాబు నాయుడు కూడా అదే నమ్మకంతో ఉన్నారు. తన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకంతో పాటు, మోదీ, పవన్ కల్యాణ్ చరిష్మాతో మరొకసారి విజయం సాధిస్తామన్న ఉద్దేశ్యంలో ఉన్నారు. అందుకే టీడీపీ ఇక ఎప్పటికీ ప్రతిపక్షంలో ఉండదని ఇటీవల చంద్రబాబు కామెంట్ చేయడానికి కారణం కూడా అదే కావచ్చు.

### సాఫ్ట్ కార్నర్ ఉన్నప్పటికీ...

అయితే బీజేపీకి జగన్ పై కొంత సాఫ్ట్ కార్నర్ ఉన్నట్లే కనపడుతుందని వైసీపీ నేతలు భావించవచ్చు.. తమ్ముడు.. తమ్ముడే.. అన్నట్లు.. రాజకీయంలో కేవలం తమతో సఖ్యతగా ఉంటే సరిపోదు. బీజేపీ తమతో నేరుగా పొత్తు పెట్టుకున్న వారితో మాత్రమే ప్రయాణిస్తుంది. అవసరమైతే జగన్ పార్టీని ఓడించడానికి అన్ని శక్తియుక్తులను ఒడ్డుతుంది. మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం ఎంత ముఖ్యమో.. ఏపీలోనూ తమ ప్రభుత్వం రావడం అంతే ముఖ్యమని బీజేపీ భావిస్తుంది. అది రాజకీయం. అందులో ఎవరినీ తప్పుపట్టాల్సిన పనిలేదు. జగన్ బిందాస్ గా బెంగళూరులో కూర్చుని ప్రభుత్వ వ్యతిరేకత, తాను గతంలో చేసిన పనులు గెలిపిస్తాయని భావిస్తే మాత్రం జగన్ మరో తేజస్వి గా మారతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయం తెలిసి ఇప్పుడిప్పుడే వైసీపీ నుంచి నేతలు పెద్ద సంఖ్యలో బీజేపీ లో చేరే అవకాశాలను కొట్టిపారేయలేని పరిస్థితి. సో.. జగన్ బీ కేర్ ఫుల్.

#### పవన్ కల్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో

# ఆలోచన మొదలైంది

- మొదటి పేజి తరువాయి

చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# తిరుమల శ్రీవారి సేవల ఫిబ్రవరి కోటా...

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 2026 ఫిబ్రవరి నెలలో దర్శించుకోవాలని భావిస్తున్న భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన వివిధ రకాల దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసే తేదీల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తమ ప్రణాళికకు అనుగుణంగా టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 18న ప్రారంభం కానుంది.

**నవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్**

తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన ఉంటుంది. ఈ సేవా టికెట్లను టీటీడీ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తుంది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఈ సేవల కోటా కోసం నవంబర్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ నమోదు ప్రక్రియ నవంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు రుసుము చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

**నవంబర్ 21, 24 తేదీల్లో వివిధ టికెట్ల విడుదల**

నవంబర్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచుతుంది. ఇక నవంబర్ 24వ తేదీన పలు ముఖ్యమైన దర్శన టోకెన్లను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.

**నవంబర్ 25న ప్రత్యేక ప్రవేశ దర్శనం, గదుల కోటా**

భక్తులు అత్యధికంగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను

నవంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. దర్శన టికెట్లతో పాటు వసతి సౌకర్యం కూడా ముఖ్యమే కాబట్టి, తిరుమల మరియు తిరుపతిలో గదుల కేటాయింపునకు సంబంధించిన

ఆన్‌లైన్ కోటాను కూడా నవంబర్ 25న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. భక్తులు శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదుల బుకింగ్ కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ను మాత్రమే సంప్రదించాలని, నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

#### చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే

# అది రాజ్యాంగం వల్లే

- మొదటి పేజి తరువాయి

"సోషల్ మీడియా వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ ఎడిటర్‌గా మారిపోతున్నారు. ఇష్టానుసారంగా వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి" అని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన 'ఒక వ్యక్తి–ఒక ఓటు' హక్కు ఒక గొప్ప వరమని చంద్రబాబు అభివర్ణించారు. "కొన్ని దేశాల్లో ఇప్పటికీ ప్రజలకు సమాన ఓటు హక్కు లేదు. కానీ, భారతదేశంలో పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేకుండా అందరికీ సమాన ఓటు హక్కు ఉంది" అని ఆయన వివరించారు. సామాజిక,

ఆర్థిక సమానత్వం ఉన్న సమాజాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ విధానాలు ఈ సమానత్వాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని నిర్మించాలన్నదే నా ప్రణాళిక. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం కోరుతున్నాను" అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?

- మొదటి పేజి తరువాయి

మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది. గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు (%జూా+=%) కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

# రామోజీరావు ఒక వ్యక్తి కాదు, శక్తిమంతమైన వ్యవస్థ

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తిమంతమైన వ్యవస్థ అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అభివర్ణించారు. స్వయంకృషి, క్రమశిక్షణ, పట్టుదలతో అనేక రంగాల్లో అద్భుత విజయాలు సాధించి, భావి తరాలకు మార్గదర్శకంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రామోజీ ఫిల్మ్‌సిటీలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, "రామోజీరావు లేని ఆయన సంస్థలను ఊహించుకోలేకపోతున్నాను. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, అదొక శక్తి. జనహితమే జర్నలిజం అని నమ్మి ఆచరించిన మహామనీషి. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, ప్రపంచమంతా తెలుగువారి వైపు చూసేలా ఎదిగిన ఆయన జీవితం యువతకు గొప్ప స్ఫూర్తి. ఆయన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరో లబ్ధి పొందారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఆయన స్థానం శాశ్వతం" అని పేర్కొన్నారు. ప్రజా జీవితంపై రామోజీరావు వేసినంత బలమైన ముద్ర ఇటీవలి కాలంలో మరెవరూ వేయలేదని ఆయన అన్నారు.

విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను రామోజీరావు జయంతి సందర్భంగా సత్కరించడం అభినందనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. "రామోజీరావు కేవలం వ్యాపారవేత్త మాత్రమే కాదు, తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన క్రాంతి దర్శి. సామాజిక నిబద్ధత అనే పునాదిపై తన విజయ సౌధాన్ని నిర్మించుకున్నారు. ఆయన పత్రికను ధర్మయుద్ధం కోసం ఉపయోగించారు. తెలుగు పోతే వెలుగు లేదు. మన మాతృభాషను కాపాడుకోవడమే మనం రామోజీరావుకు ఇచ్చే నిజమైన నివాళి" అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, బండి సంజయ్ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితోనే కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.11,400 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున నీరు, విద్యుత్, పన్నుల రూపంలో మరో రూ.2,600 కోట్లు కలిపి దాదాపు రూ.14,000 కోట్ల ఆర్థిక సాయం అందింది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు ఈ స్థాయిలో అండగా నిలిచిన దాఖలాలు లేవు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కార్మికులు, నిర్వాసితుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వివరించారు. "ప్రభుత్వం ప్రజాధనాన్ని, పన్నుల రూపంలో వచ్చిన డబ్బును ప్లాంట్ కోసం వెచ్చిస్తోంది. కాబట్టి యాజమాన్యం, కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావాలని చెప్పడమే ముఖ్యమంత్రి ఉద్దేశం. కానీ, వైసీపీ నాయకులతో కలిసి కొందరు ఆయన మాటలను వక్రీకరించి కార్మికులకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది అత్యంత దారుణం" అని పల్లా ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2000 సంవత్సరంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కూడా చంద్రబాబు రూ.1350 కోట్లు, ఆ తర్వాత మరోసారి రూ.1440 కోట్లు తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. "కేవలం 30 శాతం పనులు జరుగుతున్న ప్లాంట్‌ను 80 శాతం పనులు జరిగేలా చేశాం. ఈ రోజు స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే అది ఎన్డీయే కూటమి చలవే. ఈ నిజాన్ని కార్మికులు, ప్రజలు గ్రహించాలి. అనవసరంగా అధికారులపై బురదజల్లడం, కార్మికులలో భయాందోళనలు సృష్టించడం వంటి చర్యలను ప్రతిపక్షాలు మానుకోవాలి. ప్రభుత్వం, యాజమాన్యం, కార్మికులతో పాటు ప్రతిపక్షం కూడా బాధ్యతగా వ్యవహరించి, స్టీల్ ప్లాంట్‌ను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాలి" అని పల్లా శ్రీనివాస్ హితవు పలికారు. ప్రజలు విజ్ఞులని, ఇలాంటి వక్రీకరణలను నమ్మబోరని, ఎన్డీయే కూటమిపై వారికి అపారమైన విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

#### నా సోదరిని అవమానిస్తే ఊరుకోను:

# తేజ్ ప్రతాప్ యాదవ్ వార్నింగ్

- మొదటి పేజి తరువాయి

తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఎన్నికల ఓటమిపై ప్రశ్నించినందుకు తనను అవమానించి, ఇంటి నుంచి గెంటేశారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామంపై ఆమె సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తన సోదరిని అవమానించిన వారిని "గొయ్యి తీసి పాతి పెడతా" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయానికి గల కారణాలను ప్రశ్నించిన తర్వాత తనను తీవ్రంగా అవమానించారని రోహిణి ఆరోపించారు. తన తండ్రికి కిడ్నీ దానం చేసిన విషయాన్ని అడ్డం పెట్టుకుని, పార్టీ టికెట్ కోసమే అలా చేశానని ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సన్నిహితుల ఆదేశాలతోనే ఇదంతా జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. ఈ ఘటనల తర్వాత రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. సోదరి ఉదంతంపై తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. "నాకు జరిగిన అవమానాన్ని నేను భరించాను. కానీ నా సోదరికి జరిగిన అవమానాన్ని సహించలేను. మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్రోహులను బీహార్ ప్రజలు క్షమించరు" అని హెచ్చరించారు. ఈ క్రమంలో తన తండ్రి లాలూ యాదవ్‌కు భావోద్వేగ పిలుపునిచ్చారు. "నాన్నా, ఒక్క సంకేతం ఇవ్వండి చాలు. ఈ ద్రోహులను ప్రజలే ఖననం చేస్తారు. ఇది పార్టీల పోరాటం కాదు, కుటుంబ గౌరవం, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాటం" అని పేర్కొన్నారు. ఈ కుటుంబ వివాదంపై ఇతర పార్టీలు స్పందించాయి. జేడీయూ దీన్ని "యాదవ్ ఇంట్లో మహాభారతం"గా అభివర్ణించగా, ఆర్జేడీ మాత్రం ఇది కుటుంబ అంతర్గత విషయమని పేర్కొంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత యాదవ్ కుటుంబంలో మొదలైన ఈ అంతర్గత కలహాలు పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం.. కొత్తవలసలో థీమ్ సిటీ

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విశాఖ నగరాభివృద్ధిలో భాగంగా వీఎంఆర్‌డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులతో పాటు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నగరానికి ఐకాన్‌గా నిలిచేలా కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, కొత్తవలస వద్ద 120 ఎకరాల విస్తీర్ణంలో ఒక థీమ్ బేస్డ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బీహార్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేదెప్పుడంటే..!

- మొదటి పేజి తరువాయి

నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

#### నా పేరుతో వాట్సాప్‌లో మోసాలు..

# జాగ్రత్తగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. "కొంతమంది నా దృష్టికి తెచ్చిన ఓ విషయాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వాట్సాప్‌లో ఎవరో నా ఫొటో పెట్టుకుని, నేనే అన్నట్లుగా ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్నారు. అది నేను కాదు. నేను వ్యక్తిగతంగా ఎవరినీ ఇలా సంప్రదించను. నా పనులన్నీ నా టీమ్ చూసుకుంటుంది" అని ఆమె స్పష్టం చేశారు. అలాగే, "దయచేసి ఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడొద్దు. అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే నా టీమ్‌కు తెలియజేయండి. నాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని అదితి తన పోస్టులో పేర్కొన్నారు. అభిమానులు, సహచరులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చిన 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్ సిరీస్‌లో అదితి రావు హైదరి నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. తెలంగాణలోని వనపర్తి రాజవంశానికి చెందిన అదితి, ఇటీవల వనపర్తి చీరల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కూడా తెలిసిందే.

## గురబంధ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర బీసీ నాయకులు

**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 16:** కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర బీసీ నాయకులు మండలంలో ఉన్న గురమంద కాశీ విశ్వేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకున్నారు.

విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామిని దర్శించి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర బీసీ శెట్టిబలిజ, గౌడ నాయకులు నందం శ్రీనివాసరావు, మానస అప్పారావు, శంకర్, విక్రమ్, శేఖర్, రాష్ట్ర బీసీ గౌడ,శెట్టిబల్జి కన్వీనర్ దంగేటి సత్తిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.




పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## మూలకు చేరిన వేగనిరోధక బోర్డులు

* భయాందోళన చెందుతున్న విద్యార్థులు, స్థానికులు





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 16:** జగ్గంపేట పోలీసు సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం నుంచి గండేపల్లి మండలం మురారి వరకు 27.2 కిలోమీటర్ల మేర 16వ నెంబరు జాతీయరహదారి కలిగి ఉంది. ఈ రహదారిలో సుమారు 20 చోట్ల బ్లాక్ స్పాట్లు ఉన్నాయి. జాతీయరహదారి కావడంతో వాహనాల వేగానికి అడ్డు అదుపు ఉండదు. దీంతో ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే ప్రమాదాల నివారణకు కూడళ్ల వద్ద వాహనాల వేగం నియంత్రించేందుకు జగ్గంపేట జేవీఆర్ సెంటర్ వద్ద పోలీసులు వేగ నిరోధక బోర్డులు ఏర్పాటు చేశారు. డ్రమ్ములకు రంగులు వేసి ఇసుక నింపి రేడియం స్టిక్కర్లు అతికించి, టైర్లు పెట్టి, బోర్డులు ఏర్పాటు చేసి రెండు వైపులా వాహనాల వేగాన్ని నియంత్రించేవారు. ఈ సెంటర్లో జనసంచారం ఎక్కువగా ఉన్న దృష్ట్యా వీటిని ఏర్పాటు చేయడంతో వాహనాలు ఇక్కడికి వచ్చేసరికి వేగం తగ్గించేవి. దీంతో రోడ్డుదాటే పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది తప్పేది. అయితే వీటిని ఏర్పాటు చేసిన మూన్నాళ్లకే ఇవి ఇలా మూలన పడ్డాయి. మళ్లీ వాహనాల వేగం పుంజుకుంది. ఈ సెంటర్లో ఉదయం, సాయంత్రం స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు రోడ్డు దాటుతుంటారు. వాహనాలు వేగంగా వెళ్తున్నాయని భయాందోళన చెందుతున్నారు. తక్షణమే ఇక్కడ వేగనిరోధక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# శెట్టిబలిజల ఆత్మీయ వన సమారాధన







కోటి రూపాయల విరాళం ప్రకటించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్,నవంబర్ 16:** ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల 4వ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అమలాపురంలోని సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని జాతి ఐక్యత, సేవా భావంపై విశదీకరించారు.శెట్టిబలిజ జాతి అభ్యున్నతికి జీవితాంతం సేవ చేయాలని సంకల్పించినట్లు మంత్రి తెలిపారు. జాతి కష్టకాలంలో అండగా నిలబడేందుకు శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఫోర్స్ కోసం వ్యక్తిగతంగా రూ. 1 కోటి విరాళం ఇస్తున్నట్లు చెప్పారు. వారం రోజుల్లో ఈ నిధులను ఎస్ ఏఎఫ్ అకౌంట్‌లో జమ చేస్తానన్నారు.తాను శెట్టిబలిజగా పుట్టినందుకు గర్విస్తున్నానని, ఎకరాలు పోయినా నికరంగా ఉంటానని, మాట ఇచ్చినప్పుడు వెనక్కి తగ్గ బోనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా జాతి ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. జాతిని తాకట్టు పెట్టే ధోరణి తనది కాదని, పేదరిక నిర్మూలన ఎస్ ఇ ఎఫ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గతంలో తమపై పెట్టిన అక్రమ కేసుల్లో జాతి సభ్యులు ఇచ్చిన అండ తనకు బలం ఇచ్చిందని మంత్రి గుర్తుచేశారు. వారి మద్దతుతోనే నేడు ప్రజాసేవ చేసే స్థాయికి చేరానన్నారు. విద్య, ఆర్థికాభివృద్ధి, బీసీల సామాజిక భద్రత కోసం ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందని తెలిపారు.దేశంలోని శెట్టిబలిజలను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో భారీ ఊరేగింపు, యువత కేరింతలు, బాణాసంచాలతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. తొలుత శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తదితరులు మాట్లాడి జాతి అభివృద్ధికి మంత్రి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమ్మేళనంలో శెట్టిబలిజ సంఘ నాయకులు, ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగవరంలో చిత్రలేఖన పోటీలు





**గంగవరం ,పెన్ పవర్ ,నవంబర్ 16:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. తొలిత గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని గంగాభవాని ఉపాధ్యాయులు ప్రసాద్ సచివాలయం సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ఇచ్చారు.. యంత్రాలు మరిచారు..



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్:16 :** మహిళలు స్వయం ఉపాధి పోందుతూ ఆర్థికంగా వృద్ధి చెందాలన్న ప్రభుత్వ ఆశయం నీరు గారు తోంది. శిక్షణ వరకు పక్కాగా జరిగినా ఆ తర్వాత అందజేయాల్సిన ధ్రువపత్రాలు యంత్రాలు ఇప్పటికీ ఇవ్వలేదు ఇంటి వద్దే దుస్తులు కుట్టుకుంటూ ఉపాధి పోందాలనుకున్న వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చారు. సూమారు 75శాతం హాజరు ఉన్న వారికి కుట్టు మిషన్ అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది ఒక్కో బ్యాచ్ 140మంది శిక్షణకు హాజరైన వారికి వివిధ రకాల వస్త్రాలను కుట్టడంలో తర్ఫీదు ఇచ్చారు. నెలలు గడుస్తున్న నేటికీ యంత్రాలు ఇవ్వలేదని పలువురు వాపోతున్నారు. సీతానగరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు నెలలు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు యువత భాగ్య స్వాములు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం ఒక్కో బ్యాచ్ చోప్పున శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు 140 మందికి పైగానే శిక్షణ పొందిన మహిళలు ఉన్నారు. వీళ్ళందరూ కుట్టు మిషన్లు ఇస్తారని ఆశగా ఎదురు చూస్తూ ఉన్నారు. ఇప్పటికే ఇచ్చి ఉంటే రోజుకు రూ. 500 వరకు ఉపాధి పొందే వాళ్ళమని పలువురు లబ్ధిదారులు చెబుతున్నారు. చదువు అర్హతతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న శిక్షణ పూర్తి చేసిన మహిళలందరికీ 50% రాయితీతో ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారని దానిని కూడా అమలు చేయలేదని వాపోతున్నారు.

# గోతుల మయంగా కిర్లంపూడి, ప్రత్తిపాడు ప్రధాన ఆర్ అండ్ బి ,రహదారి.







* పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.
* అవస్థలు ఎదుర్కొంటున్న ప్రయాణికులు.

**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 11:** కిర్లంపూడి మండలం జగపతినగరం నుండి ప్రత్తిపాడు ప్రధాన ఆర్ అండ్ బి,రహదారి గత కొంతకాలంగా గోతుల మయంగా మారింది. ఇటు అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు కానీ రోడ్డు వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రత్తిపాడు నుండి ఈ మార్గం మీదుగా నిత్యం వేలాదిమంది ప్రయాణికులు కాకినాడ వైపు ప్రయాణం సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలతోపాటు నిత్యం కాకినాడ వెళ్లే ఆర్టీసీ బస్సులు తిరుగుతుంటాయి. ఈ మధ్యకాలంలో అక్రమ మట్టి లారీలు, భారీ ఇసుక లారీలు భారీ లోడుతో వెళ్లడంతో రోడ్డు ఎక్కడికక్కడ గోతులు పడి చెరువులను తలపిస్తున్నాయి. ఈ మార్గంలో తిరుగుతున్న ఆటోలు గోతుల మయంగా మారిన రోడ్డు వల్ల తరచూ రిపేర్లకు వచ్చి తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం వల్ల ఆటోలకు గిరాకీ తగ్గి కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో ఉన్న మాకు అధ్వానంగా మారిన రోడ్డు వల్ల పలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారినప్పటికీ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు కానీ రోడ్డు నిర్మాణం చేపట్టక పోయినప్పటికీ,కనీసం మరమ్మతులపై దృష్టి సారించకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాలలో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రాణాలు అరిచేతులో పట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తుందని ఈ మార్గం గుండా నిత్యం ప్రయాణించే ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టక పోయినప్పటికీ కనీస మరమ్మత్తులు చేపట్టాలని పలువురు ప్రయాణికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దోసపాడు అంగన్వాడి కేంద్రాల్లో లోపాల వెల్లువ







**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**ఏలూరు నవంబర్ 16 పెన్ పవర్ :** స్త్రీ శిశు సంక్షేమ శాఖ పెదపాడు ప్రాజెక్టు సెక్టార్ వన్ లోని దోసపాడు గ్రామంలో ఉన్న రెండు సెంటర్లలో (సెంటర్ నెంబర్, 154, 155, కేంద్రాలను పెన్ పవర్ దినపత్రిక ప్రతినిధి బృందం శనివారం పరిశీలించింది. ఈ పరిశీలనలో పలు లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ రెండు సెంటర్ల టీచర్లు ఒకే రోజున ఇద్దరూ సెలవు పెట్టడంతో చిన్నారులు ఆయాల పర్యవేక్షణలో ఉన్నారు. రెండు సెంటర్లలో 22 మంది చిన్నారులు ఉండగా శనివారం 14 మంది చిన్నారులు హాజరయ్యారు. కానీ 22 మందికి భోజనం పెట్టినట్లు, ఈ సెంటర్లలో మెనూ సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**గడువుతీరిన పాల ప్యాకెట్ల సరఫరా :**

చిన్నారులకు అక్టోబర్ నెలలో పాల ప్యాకెట్లను నవంబర్ నెలలో సరఫరా చేస్తున్నారని ఫిర్యాదులు వెలువడ్డాయి. నవంబర్ నెలలో పాల ప్యాకెట్లు 15వ తేదీ నాటికి కేంద్రాలకు చేరకపోయినా పట్టించుకునేవారు లేరు. కోడిగుడ్లు కూడా నాసిరకంగా, ఉండాల్సిన పరిమాణం కన్నా, చిన్నవాటిని గుత్తేదారు సరఫరా చేస్తున్నా వాటిని తిరస్కరించకుండా, గుత్తేదారుకు సెక్టార్ వన్ పరిధిలో సహకరిస్తున్నారని ఆరోపణలు వెలువడ్డాయి.

**కొళాయి నీరే చిన్నారులకు తాగునీరు**

దాసపాడు కేంద్రాలలోని చిన్నారులకు తాగడానికి మంచినీటి కోసం రెండు వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేశారు. కానీ అవి మరమ్మతులకు గురై మూలన పడిన పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ చిన్నారులకు నాణ్యతలేని నీరు తాగడంతో జలుబు రొంప, జ్వరం, వంటి రోగాల బారిన పడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. శ్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అధికారులు చర్యలు తీసుకుని సెంటర్ల నిర్వహణను మెరుగుపరచాలని కోరుతున్నారు.







## పెదపాడు శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



**ఏలూరు నవంబర్ 16పెన్ పవర్ :**పెదపాడు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా : శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పుస్తక ప్రదర్శన పెదపాడు జెడ్ .పి. హెచ్ హెచ్.ఎమ్ పి. వెంకటేశ్వరరావు ప్రారంభించినారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి, గ్రంథాలయంలోని పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదివి విజ్ఞానవంతులు కావాలని కోరారు . అనంతరం మారకద్రవ్యాల నిర్మూలనపై పెదపాడు జెడ్.పి.హెచ్ స్కూల్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు బి. నాగరాజు విద్యార్థిని విద్యార్థులకు చుట్ట, బీడీ ,సిగరెట్, పాన్ పరాగ్,గుట్కా వంటి మారకద్రవ్యాల జోలికి పోకూడదని,వాటి వల్ల నష్టాలు గురించి విపులంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా వివరించారు. తదుపరి నాలుగు, ఐదు తరగతుల వారికి చిత్రలేఖనా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ స్కూల్ హెచ్.ఎమ్ పి. అంజనాదేవి, గురుకుల పాఠశాల హెచ్.ఎమ్ ఆర్. బెంజిమైన్ పాల్గొన్నారుఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఆహుతులకు కృతజ్ఞతలు తెలిపారు.పోటీలలో పాల్గొనినవిద్యార్థిని ,విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామంలో స్వచ్ఛత

**అప్పన వీడు కార్యదర్శి పద్మారావు**



**ఏలూరు నవంబర్ 16 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది అని అప్పన వీడు కార్యదర్శి సిహెచ్ పద్మారావు అన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి పద్మారావు, సచివాలయాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతతో వ్యాధులు దూరం..
## పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**ఏలూరు నవంబర్ 16 పెన్ పవర్:** పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం గోగుంట పంచాయతీ కార్యదర్శి కోట పార్వతి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం గోగుంటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులు తల్లిదండ్రులకు, గ్రామస్తులకు, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు చేతుల పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మాట్లాడుతూ "స్వచ్ఛమైన గాలి, నీరు, పరిసరాలు ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు అని తెలిపారు. గ్రామంలో స్వచ్ఛ దివస్ ర్యాలీని నిర్వహించి, గ్రామస్తులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.

## కలపర్రు గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**ఏలూరు నవంబర్ 16 పెన్ పవర్:** పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కలపరు పంచాయతీ కార్యదర్శి సుమలత అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర%-%స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కలపర్రు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమలత విద్యార్థులు తల్లిదండ్రులకు, గ్రామస్తులకు, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు చేతుల పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పరిసరాలు ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు అని తెలిపారు. గ్రామంలో స్వచ్ఛ దివస్ ర్యాలీని నిర్వహించి, గ్రామస్తులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సచివాలయం బ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామి ఆలయంలో చిరుదివ్వెలు వెలిగిద్దామా పుస్తకావిష్కరణ.

**ఘనంగా వైఖానస సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన**



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 16:**దేశభక్తి, మానవ సంబంధాల పట్ల ప్రేమ, జీవన నైపుణ్యాలు అలవర్చుకోవడం ద్వారా ధార్మిక జీవనం సాధ్యపడుతుందని ప్రముఖ కవి, అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృష్ణశ్రీ అన్నారు. ఆదివారం ఆలమూరు మండలం వైఖానస సంఘం ఆధ్వర్యంలో స్థానిక జనార్ధన స్వామి ఆలయంలో జరిగిన కార్తిక వన సమారాధన కార్యక్రమంలో కృష్ణశ్రీ రచించిన చిరుదివ్వెలు వెలిగిద్దామా? పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముందుగా కార్తిక వన సమారాధనలో భాగంగా విఖనస స్వామి వారికీ, జనార్ధన స్వామి వారికి వైఖానస సంఘ నాయకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం చైర్మన్ బైరిశెట్టి రాంబాబు చేతుల మీదుగా కృష్ణ శ్రీ రచించిన చిరుదివ్వెలు వెలిగిద్దామా! పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం సుమారు 500మందికి అన్న సమారాధన జరిపారు. సంఘ నాయకులు సత్తిపండు,కృష్ణ , మోదుకూరు శ్రీను, చిన్న, భగవాన్, సింగుబాబు, సూర్యనారాయణ, సత్తిబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత -చర్చా కార్యక్రమం




**ఉంగుటూరు, పెన్ పవర్, నవంబర్ 16.** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా ఉంగుటూరు గ్రామ గ్రంథాలయంలో ఆదివారం "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత" అనే పేరుతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ ఈర్లపాటి మోషే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పర్యావరణ పాడైపోతే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. పచ్చదనం పెంపు, శుభ్రమైన గ్రామం – మన అందరి భాగస్వామ్యంలోనే సాధ్యం అవుతుంది" అని చెప్పారు. ప్రతి కుటుంబం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వి. సాంబమూర్తి, ఉపాధ్యక్షులు టి. రజినిబాబు, కె. సోమశేఖర్, గ్రామ పెద్దలు, గ్రంథాలయ అధికారిణి యాగంటి శ్రీదేవి, గ్రంథాలయ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ-శ్రీరామమూర్తి



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 16:**మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి తెలిపారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని గాలి విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయగా ప్రస్తుతం వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించే పనిలో ఉందని విమర్శించారు. ఈ అనాలోచిత నిర్ణయం కారణంగా ఎంతో మంది పేదలు వైద్య చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నాయకులు కార్యకర్తలు రెట్టించడం ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు పిన్నమనేని చిన్నబాబు, జిల్లా కార్యదర్శి దుగ్గిరాల రమేష్, జిల్లా జనరల్ సెక్రటరీ పటాన్ అన్సర్ భాష, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు, నియోజకవర్గ అధ్యక్షులు కాకులపాటి శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు నిచ్చలకోట వెంకటరమణ, యూత్ అధ్యక్షులు కాసాని సతీష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిల్లంగి గ్రామంలో ఘనంగా నగర సంకీర్తనలు.



**కిర్లంపూడి, పెన్ పవర్ నవంబర్ 16:**కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని నెల రోజులు పాటు నగర సంకీర్తనలు పురవీధుల్లో తిరుగుతూ భక్తులు ఆలపిస్తున్నారు.చిల్లంగి గ్రామ దేవత అయిన గుబ్బాలమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు కాళ్ళ వెంకటేష్, కర్రి సింగరయ్య, సుమారు 50 మంది భక్తులు వేకువజామున నుంచి ఉదయం ఆరు గంటల వరకు నగర సంకీర్తనలు నిర్వహిస్తారు. దీంతో అదే గ్రామానికి చెందిన సంగన గొల్లబాబు సతీమణి లక్ష్మీ తులసి దంపతులచే అందరికీ నూతన వస్త్రాలు ఇచ్చి సత్కరించారు.

## ఉంగుటూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**ఉంగుటూరు, పెన్ పవర్, నవంబర్ 16.**గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉంగుటూరు గ్రామ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బండారు సింధు హాజరై ప్రదర్శనను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులు, యువత ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి" అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉంగుటూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం. రాజా రవీంద్ర, గ్రంథపాలకురాలు శ్రీదేవి, ఉపసర్పంచ్ జగదీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామిని దర్శించుకున్న ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీధర్ దంపతులు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 16:**నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన శ్రీదేవి,భూదేవి శ్రీ జనార్ధనస్వామి వారిని ఆదివారం ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీధర్, రాఘవాణి దంపతులు కుటుంబసమేతంగా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు వారికి సాదర స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు వారికి ఆశీర్వచనం అందజేశారు. చైర్మన్ బైరిశెట్టి రాంబాబు శ్రీధర్ దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.

## జగపతినగరం కాపుల రామాలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన.


అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరణ.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 16:**కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలోని కాపుల రామాలయం వద్ద రామాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించారు. అన్న ప్రసాదములకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. మహిళలకు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్,ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు, మాజీ ఎంపీపీ, కొడేల నల్లబ్బాయి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆశీస్సులతో ప్రతి సంవత్సరం జగపతినగరం కాపుల రామాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా రామాలయం వద్ద కమిటీ సభ్యులు,గ్రామస్తులు సహాయ సహకారాలతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీగా తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనుబంధాలు పంపొందించేందుకే వన అరాధనలుశాలివహనలు అన్ని రంగాల్లో రాణించాలి





ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 16:** కోనసీమ శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాచవరం ఉన్న సంఘ భవనంలో ఆదివారం కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము జిల్లా అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనాన్ని సమారాధించడమే కాక, సామూహిక ఐక్యత, చరిత్ర గుర్తింపు, సమాజంతో అనుబంధాన్ని బలపర్చే మంచి ప్రయత్నంగా నిలుస్తుందని అన్నారు. చరిత్రలో శాలివాహన శాతవాహనులు దేశాన్ని పరిపాలించాలన్న మహెూన్నత లక్ష్యంతో ముందుకొచ్చిన వ్యక్తులని గుర్తుచేశారు. ఒకప్పుడు వనం కింద కూర్చుని అందరూ కలసి భోజనం చేయడం వలన సామూహిక ఐక్యతను చూపేవారని, అదే విధంగా ఈ వన సమారాధన కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం మాట్లాడుతూ శాలివానలు అందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళాలని మన ఐక్యతను చాటుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో శాలివాహనలకు ఒక ఎమ్మెల్సీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, శిల్పి వడయార్ లకు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు పాములు రాజేశ్వరి దేవి, అయ్యాజీ వేమా, నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,రాష్ట్ర డైరెక్టర్ మట్టపర్తి బాల భారతి, వైఎస్ఆర్సిపి పి గన్నవరం కన్వీనర్ గన్నవరపు శ్రీను, ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు , సొసైటి అధ్యక్షులు అరిగెల సూరిబాబు, కోనసీమ ప్రాంతంలో ఉన్న 22 మండల శాలివాహన అధ్యక్షులు సంఘ సలహాదారుడు దొడ్డిపట్ల శ్రీనివాస్, కార్యదర్శి దాలిపర్తి భీమేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు వెల్లా త్రిమూర్తులు సఖినేటిపల్లి పెద్దిరాజు, ర్యాలీ శ్రీనివాస వడియార్ అధికార ప్రతినిధి నారాయణమూర్తి, ఏడిది రమేష్ , సినీ గేయరచయి బొమ్మెన వెంకటరమణ, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింత అనురాధ, పాలకొల్లు వెంకటరమణ, శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు తుగ్గలి నాగేంద్ర, మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి ఆదిశేషయ్య, ఆదుర్తి నారాయణమూర్తి, ర్యాలీ శ్రీ నివాస వడయార్, ఆదుర్తి ఓంనమశ్శివాయి, ర్యాలీ భాస్కరరావు, మంతెన లక్ష్మి, కోటపల్లి సత్యనారాయణ, మా నేపల్లి నాగరాజు కోనసీమ పరిధిలోని శాలివహన సోదర, సోదరీమణులు అందరూ పాల్గొన్నారు.



## సర్వీస్ రోడ్డుకి డ్రైనేజ్ పనులు ప్రారంభం





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 16:**ప్రమాదాలు అనునిత్యం జరుగుతుండడంతో బ్లాక్ జోన్ గా పేరొందిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక నాలుగు లైన్ల 216 ఎ జాతీయ రహదారిపై సర్వీసు రోడ్డు మంజూరు కాగా మడికి కూరగాయల మార్కెట్ వద్ద నుంచి ముందుగా డ్రైనేజీ కోసం జెసిబి తో ఆదివారం పనులు ప్రారంభమయ్యాయి. నిజానికి ఈ సర్వీస్ రోడ్డు మడికి కూరగాయల మార్కెట్ నుండి చొప్పెల్ల లాకుల వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మాట విధితమే. ముందుగా కాళీ ప్రదేశాలను శుభ్రం చేసి కల్వర్టులు, డ్రైనేజీ వంటివి నిర్మిస్తూ ముందుకు వెళ్తామని కాంట్రాక్టర్లు తెలుపుతున్నారు. అయితే సమస్య ఉన్న చోట ఉన్నత అధికారులు, స్థానికలతో చర్చలు జరిపి చర్యలు తీసుకుంటారని హైవే సిబ్బంది అంటున్నారు. ఈ రోడ్డు జాతీయ రహదారి మార్జిన్ వైట్ గీత నుంచి 12 మీటర్ల వరకు ఈ సర్వీస్ రోడ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మొత్తం 12 మీటర్లలలో ప్రస్తుత రోడ్డుకు ఒక మీటరు మార్జిన్, ఒక మీటరు డివైడర్, ఆ తర్వాత 7.5 మీటర్లు సర్వీస్ రోడ్ నిర్మిస్తారు. అక్కడ నుండి మీటర్నర వెడల్పుతో డ్రైనేజీ నిర్మాణం, ఆ తర్వాత మరో మీటరు విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు కేటాయించారు. ఇలా 12 మీటర్ల వెడల్పుతో ఈ సర్వీస్ రోడ్డు నిర్మాణం జరగనుంది. వైజాగ్ కు చెందిన సుధర్మ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారికి ఈ సర్వీస్ రోడ్ నిర్మాణ పనులు అప్పగించారు. దీనిపై కాంట్రాక్టు వారు మాట్లాడుతూ ముందుగా ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ నిర్మాణం, అనంతరం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైన్లను మారుస్తారన్నారు. అయితే ఈ రోడ్డు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు ఈ డ్రైనేజీ నిర్మాణం రావడం వల్ల వీధిల్లోంచి రోడ్డుపైకి రావడం చాలా కష్టతరంగా ఉంటుంది. అందుకు సంబంధించి ప్రతి రోడ్డుకు ప్రత్యేక ర్యాంప్‌లు ఏర్పాటు చేస్తామని కాంట్రాక్ట్ ప్రతినిధులు తెలుపుతున్నారు.

## జగపతినగరం కాపుల రామాలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన.


అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరణ.





**పెన్ పవర్, నవంబర్ 16:**కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలోని కాపుల రామాలయం వద్ద రామాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించారు. అన్న ప్రసాదములకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. మహిళలకు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్,ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు, మాజీ ఎంపీపీ, కొడేల నల్లబ్బాయి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆశీస్సులతో ప్రతి సంవత్సరం జగపతినగరం కాపుల రామాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా రామాలయం వద్ద కమిటీ సభ్యులు,గ్రామస్తులు సహాయ సహకారాలతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీగా తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో గ్రామంలో ఆరోగ్యకర వాతావరణం



-వసంతవాడలో స్వచ్ఛంద స్వచ్ఛ కార్యక్రమం

**ఏలూరు నవంబర్ 16 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి డి వినోద్ కుమార్ మాట్లాడుతూ,పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు చేతుల పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పరిసరాలు ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు అని తెలిపారు. గ్రామంలో స్వచ్ఛ దివస్ ర్యాలీని నిర్వహించి, గ్రామస్తులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.

# దుళ్ల లో ఘనంగా కాపు వన సమారాధన





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 16:**కడియం మండలం , దుళ్ల గ్రామంలో కార్తీక మాసం పురిష్కరించుకొని ఆదివారం దుళ్ల కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కాపు వన సమారాధన జరిగింది. స్థానిక తూము సుబ్బారావు సామిల్లు కు చెందిన పచ్చని పొలాల్లో కాపు సంఘం నేతలు , మహిళలు ఉసిరి చెట్టు కింద కార్తీక దామోదర పూజలు నిర్వహించి వన సమారాధన ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, గత 16 సంవత్సరాల నుంచి ఈ వన సమారాధన ఘనంగా నిర్వహిస్తున్నామని , సుమారు మహిళలు, పిల్లలతో సహ 5వే ల మంది హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. రాజమండ్రి కి చెందిన చంద్రిక ఈవెంట్స్ నిర్వహించిన సంగీత కచేరి ఆలరించింది ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాపు సంఘం నాయకులు ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, అన్నం దేవుల చంటి, ముద్దాల అను, వెలుగుబంటి ప్రసాదు, ఆదిమూలం సాయిబాబు, వెలుగుబంటి నాని , గంగుమల్లి సత్యనారాయణ పల్లా గణపతి పుల్ల సత్యనారాయణ తదితరులు విచ్చేశారు.

## అమ్మకు ఆలయాన్ని నిర్మించిన మ్యాజిక్ ఫ్యామిలీ

### అమ్మ రూపంలో సహస్ర జ్యోతులు ఆకట్టుకున్న వేడుక





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 16:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, ప్రముఖ మనస్తత్వవేత్త డాక్టర్ శ్యామ్ జాదూగర్ తన 'మ్యాజిక్ హౌస్'లో అమ్మకు చిన్న ఆలయం నిర్మించి మాతృభక్తిని చాటుకున్నారు.

ఈ ఆలయాన్ని అన్నపూర్ణ డే కేర్ హోమ్ ద్వారా లబ్ధి పొందుతున్న తల్లుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. వేకువ జామునే అమ్మ విగ్రహం ముందు సహస్రజ్యోతులు వెలిగిస్తూ, అమ్మ పేరులోనే పమిదలను అక్షర ఆకారంలో ఏర్పాటు చేసి కార్తీకమాస పవిత్ర సందర్భాన్ని మ్యాజిక్ ఫ్యామిలీ ప్రత్యేకంగా ఆలంకరించింది.తరువాత తన తల్లి జీవితాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన అయిదు పాటలను డాక్టర్ శ్యామ్ విడుదల చేశారు. "తల్లితో కలిసి ర్యాలి గ్రామానికి కట్టుబట్టలతో వచ్చిన రోజులు గుర్తొస్తున్నాయి. నేడు నా ఉన్నతి, నా పిల్లల ఉన్నతిఇవన్నీ అమ్మ పెంచిన పద్ధతి, ఇచ్చిన విలువల ఫలితమేగా," అని భావోద్వేగంతో చెప్పారు.కోవిడ్ కాలంలో తల్లితో కలిసి వేలాదిమందికి భోజనం పెట్టడం, పలు మంది ప్రాణాలను రక్షించడం తమ కుటుంబానికి స్ఫూర్తి అయ్యిందని తెలిపారు. అదే భావనతో అన్నపూర్ణ డే కేర్ హోమ్ ద్వారా పేదలకు ఆకలి%-%విద్య%-%వైద్య సేవలు అందిస్తున్నట్టు వివరించారు.

అమ్మ సేవ శాశ్వతంగా కొనసాగాలని ఈ చిన్న ఆలయాన్ని నిర్మించాం. ఇకపై అమ్మ సన్నిధిలోనే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని డాక్టర్ శ్యామ్ తెలిపారు.కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు డాక్టర్ మోహిత్ సీత, అన్నపూర్ణ శ్యామ్, తేజశ్రీ శ్రీకాంత్, రుషిత్, జాన్విక, డాక్టర్ సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

## ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమం లో ఉప కరణములు ఎమ్మెల్యే గోరంట్ల పంపిణి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 16:**అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. నామవరంలో ఉన్న ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమం వార్షికోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారిచే దివ్యాంగులకు 3 వీల్ చైర్స్, 5 క్రాచ్చేస్, 5 చేతి కర్రలు అర్హులైన వారికి ఎమ్మెల్యే గోరంట్ల అందజేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన వారికి 6000 నుండి 15 వేల రూపాయల వరకు ప్రతినెల పెన్షన్లు పంపిణీ చేస్తుందన్నారు. . అందులకు, బధిరులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారికి కూడా తగిన పరికరాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నిచ్చని కోళ్ల సత్తిబాబు, పెంకే కోటేశ్వరరావు, యర్ర ఉమా మహేశ్వరి, అంకం గంగరాజు, అవ్వ లక్ష్మి, వర్రె రవి, చిక్కాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం లో ప్రభుత్వ శాఖిలు భాగస్వామ్యం కావాలి

**జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 16**

స్థానిక పుష్కరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా అధికారుల కార్తీక వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు.

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ఉద్యోగులపై నిత్య వత్తిడిని తగ్గించేందుకు, కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు కార్తీక వన సమారాధన దోహదం చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతం కావడం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి ఫలితమని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మొక్కని నాటడం జరిగింది. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృ తిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, ఆర్కెస్ట్రా బృంద సభ్యులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సుబ్బరాజు ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కేఆర్ఆర్సీ ఎస్డిసి ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, అధికారులు ఎస్. సుభాషిణి, వి. శాంతామణి, జెడ్ఎన్. బుజ్జి, కె ఎన్ జ్యోతి, పి. వీణాదేవి, సీపీవో ఎల్. అప్పలకొండ , ఎమ్ వెంకట రమణ, కె గోపినాథ్ జెడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన చదువులతో వృద్ధి చెందవచ్చు-ఎల్ఐ ముసలయ్య



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 16:**ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సాధ్యమైన తొందర్లో విద్యార్థులు వృద్ధి చెందుతారని గోపాలపురం విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ముసలయ్య అన్నారు. గోపాలపురం కు చెందిన పాముల రమణమ్మ తిరుపతిరావుల ద్వితీయ పుత్రిక పాముల అభినయశ్రీ యాలాది జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు పొంది రాజమహేంద్రవరం జిఎస్ఎల్ వైద్య కళాశాలలో ప్రభుత్వ ఉచిత ప్రభుత్వ ఉచిత ఎంబిబిఎస్ సీటు పొందినది. ఈ సందర్భంగా అభినయ శ్రీ కి అభినందన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. అభినయశ్రీ పదవ తరగతి వేళ్ళ చింతలగూడెం ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. ఇంటర్మీడియట్ ను రాజమహేంద్రవరంలోని తిరుమల కళాశాలలో చదివి అత్యుత్తమ మార్కులు పొంది రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచింది. అలాగే ఎంసెట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో 1750 ర్యాంకును సొంతం చేసుకుంది. నీట్ లో 438 మార్కులు సొంతం చేసుకుని కన్వీనర్ కోటాలో జిఎస్ఎల్ వైద్య కళాశాలలో సీటు పొందింది. ఈ సందర్భంగా పలువురు అభినయ శ్రీని అభినందించారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించి ఉత్తమ ఫలితాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా అభినయశ్రీకి శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ముందు ముందు మరిన్ని ఉన్నతమైన చదువులను చదివి అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార సరోజినీ నాగేశ్వరరావు, చింతలపూడి రమాదేవి శ్రీనివాసరావు, మరపట్ల అరుణ హరికృష్ణ, చింతలపూడి మౌనిక శ్రీనివాసరావు, గుండుగోలు ఎర్రమ్మ, చింతలపూడి మేరీ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం గ్రామంలో ఘనంగా కార్తీక వన సమారాధన.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 16:**కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.గణేశుల మూలయ్య సతీమణి రాజామణి ఆశీస్సులుతో వారి కుమారులు గణేశుల రాంబాబు లక్ష్మణరావు సోదరులు ఆద్వర్యంలో శ్రీకృష్ణుడు ఆలయం వద్ద ఉన్న ఉసిరి చెట్టు వద్ద కార్తీ వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గణేశుల నాగార్జున సతీమణి కీర్తి చంద్రిక దంపతులచే ఉసిరి చెట్టు వద్ద విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలలకు తాంబూలం అందించారు. భజన కీర్తనలు లతో అలరించారు. వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాజుపాలెం, రామకృష్ణాపురం, వీరవరం, ముక్కోలు పరిసరాల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించారు

## వద్దిపర్రులో ఘనంగా కార్తీక వనసమారాధన

- ముఖ్య అతిథిగా కొత్తపేట బీజేపీ ఇంచార్జ్ అయినవల్లి సత్తిబాబు గౌడ



**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 16:**ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో విద్యాగణపతి గౌడ సంగం ఆధ్వర్యంలో కార్తీక మాసానికి ప్రత్యేకంగా వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం భక్తి-సాంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఈ కార్యక్రమానికి గ్రామస్తుల స్పందన అధికంగా కనిపించింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తపేట బీజేపీ ఇంచార్జ్ అయినవల్లి సత్తిబాబు గౌడ ను సంఘ సభ్యులు ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. సహస్రదీపాల అలంకారం, వనదేవతలకు ప్రత్యేక పూజలు, వినాయక నవరత్న ఆలంకరణ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంఘ ప్రెసిడెంట్ మట్ట సత్యనారాయణ, సెక్రటరీ మార్గాని శ్రీనివాస్, అంగర శ్రీను, గంగారావు, అత్తిలి వెంకన్న తదితరులు కలిసి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. వందలాది గ్రామస్తులు, మహిళలు, యువకులు కార్యక్రమంలో పాల్గొని వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన సత్తిబాబు, "కార్తీకమాసం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇటువంటి వనసమారాధన కార్యక్రమాలు గ్రామాల ఐక్యతను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి" అని తెలిపారు. విద్యాగణపతి గౌడ సంగం సేవాభావానికి కూడా ప్రశంసలు అర్పించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువతుఅందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కలు నాటడం లో ప్రభుత్వ శాఖిలు భాగస్వామ్యం కావాలి

- జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 16**

స్థానిక పుష్కరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా అధికారుల కార్తీక వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు.

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ఉద్యోగులపై నిత్య వత్తిడిని తగ్గించేందుకు, కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు కార్తీక వన సమారాధన దోహదం చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతం కావడం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి ఫలితమని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మొక్కని నాటడం జరిగింది. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృ తిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, ఆర్కెస్ట్రా బృంద సభ్యులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సుబ్బరాజు ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కేఆర్ఆర్సీ ఎస్డిసి ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, అధికారులు ఎస్. సుభాషిణి, వి. శాంతామణి, జెడ్ఎన్. బుజ్జి, కె ఎన్ జ్యోతి, పి. వీణాదేవి, సీపీవో ఎల్. అప్పలకొండ , ఎమ్ వెంకట రమణ, కె గోపినాథ్ జెడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 16:**స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో కలిసి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. పరిశుభ్రత పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే సమాజం ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ మాట్లాడుతూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. నవంబర్ నెలను హైజీన్, పరిసర పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత మాసంగా నిర్ణయించారని, పరిశుభ్రతను అలవాటు చేసుకునేలా ప్రజలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, ప్రజా ప్రదేశాలలో చెత్త వేయకుండా ఉండడం వంటి మార్పులు కుటుంబం నుంచి సమాజం వరకు సానుకూల ప్రభావం చూపుతాయని ఆర్డీవో కృష్ణనాయక్ అన్నారు. పరిశుభ్రతపై ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం కీలకమని, ప్రజలు బాధ్యతతో పాల్గొంటే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సులభంగా చేరుకోగలమని వివరించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్‌కు చెందిన అధికారులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ర్యాలి జగన్మోహిని కేశవ-గోపాల స్వామి ఆలయానికి భక్తుల విరాళాల వెల్లువ

- అన్నదాన పథకం -ఆలయ అభివృద్ధికి భక్తుల సేవాభావం







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 16:**ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి ఆలయానికి భక్తుల నుండి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. అన్నదాన పథకానికీ, ఆలయ అభివృద్ధికీ భక్తులు తమ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఆదివారం ఆలయం లో విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఖండవల్లి సీతారామాచార్యులు అత్యంత వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి దర్శనంకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాద్ సేకరించారు అనంతరం ఆలయ సన్నిధిలో జరిగింది చాలా దాని పథకానికి విరాళాలు సమర్పించారు.హైదరాబాద్ నగరానికి చెందిన దండు వేంకట సత్యనారాయణ రాజు-పద్మ దంపతులు,25116 రూ, దండు రాజ్ గోపాలరాజు వందన దంపతులు స్వామివారిని దర్శించుకుని 25,116 రూ,
అలాగే రావులపాలెంకు చెందిన పెన్మెత్స సిరిచందన 5,116 రూ,
నరసాపురం నికి చెందిన రుచిత వారు ఆలయాన్ని దర్శించి 6,516రూ, ఏలూరు చెందిన ఎం. తిరుమలాదేవి రమేష్ 15,000 రూ, హైదరాబాద్ నివాసులు గన్నవరపు సత్య సుబ్బారావు- లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు 5,116 విరాళంగా అందించారు. వీరిని ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈ ఓ బి. వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం, శేష వస్త్రం అందజేశారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి







**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 16** : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ చారిత్రక పరిశోధకుడు వంగలపూడి శివకృష్ణ, అభ్యుదయ కవి చల్లా విశ్వనాథం, భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్.రంగరాజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి పట్టణ కార్యదర్శి కొత్త శివ (అప్పారావు) అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రజలను విజ్ఞానవంతులు, చైతన్యవంతులను చేసేందుకు గ్రంథాలయ ఉద్యమం ఉపయోగపడిందని అన్నారు. ఎందరో గ్రంథాలయోద్యమ నేతలు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేశారని, కొందరు యువకులు గ్రంథాలయాల ద్వారా పుస్తక విజ్ఞానాన్ని తద్వారా జరుగుతున్న అన్యాయాలను అర్థం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉద్యమాలలో నాయకులుగానూ ఎదిగారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమం కీలకపాత్ర పోషించిందని, దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు స్థాపించుటకు కృషి చేసిన అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయోద్యమ పితామహుడిగా పేరుగాంచారన్నారు. డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ గ్రంథాలయ పంచ సూత్రాలను రూపొందించారని, పాతూరి నాగభూషణం చిన్నతనం నుంచి గ్రంథాలయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి విశేష కృషి చేశారన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 16 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రమణ, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న పోలీసులు





**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 16:** మండలంలోని అప్పర్ పార్ట్ నుండి అక్రమంగా తరలిస్తున్న గోవులను వైరామవరం పోలీసులు కొమరవరం జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు వై. రామవరం ఎస్సై రామకృష్ణ తెలిపారు.

కొమరవరం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు వాహనాలలో 32 గోవులు ఉన్నాయని, వీటిని గో సంరక్షణ ఆలయాలకు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గోవులను జగ్గంపేట,గోకవరం ప్రాంతాలలో అమ్మేందుకు తరలిస్తున్నారని అన్నారు. పశువులకు ఎటువంటి నీరు, ఆహారం పెట్టకుండా కాళ్ళు కట్టేసి తరలిస్తున్నారని వీరిపై యానిమల్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ గోవుల అక్రమ రవాణాలో నెల్లిపూడి కి చెందిన నేమాలి లోవరాజు, కామరాజుపేటకు చెందిన డ్రైవర్లు అమృత శ్రీను, బొందల శ్రీను లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





### 150 మందికి వైద్య సేవలు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 16:**రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల అధ్వర్యం లోఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు

డాక్టర్ రాయుడు శ్రీనివాస్ సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.అవసరం అయిన వారికి 49 మందికి రక్తపరీక్షలు,ఇద్దరికీ కి థైరాయిడ్ పరీక్షలు 1

ఇ.సి.జి లు , 6

మందికి ఎక్స్ రే, లు , 8

,మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు .రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మీషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయానందా కోరారు . వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్యశిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంధి , రామక్రిష్ణ మిషన్ వైద్య సేవల సమన్వయ కర్త కానుమోను శ్రీనివాస్,వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు

పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు..




**అడ్డతీగల,పెన్ పవర్,నవంబర్ 16:** అడ్డతీగల మండలం గొంటువానీ పాలెం సమీపంలో ఆటో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి, బోల్తా పడడంతో ఆటోలో ఉన్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అడ్డతీగల మండలం సరంపేటపాడు కి చెందిన బండారు. శ్రీనుకి కుడికాలు తొడ పైన తీవ్ర గాయం కావడంతో, ప్రమాద సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటా హుటినా సంఘటన స్థలంనకు చేరుకొని,ప్రథమ చికిత్స అనంతరం గాయపడిన వ్యక్తిని ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు 108 సిబ్బంది ఎస్.కే. బి నవాజ్ వి.ఎం, టి. లక్ష్మి తెలిపారు.

## పీజీఆర్ఎస్ కార్యక్రమం యధాతథం

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 16:**జిల్లా పరిధిలో ప్రజల సమస్యలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతీ సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమం ఈ నెల 17న యధావిధిగా జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం నవంబర్ 17, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, వాటి పరిష్కారానికి సంబంధించి సంబంధిత అన్ని జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులతో హాజరవాలని సూచించారు.కార్యక్రమానికి రాలేని అర్జీదారులు తమ ఫిర్యాదులను %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని, ఇప్పటికే సమర్పించిన అర్జీల స్థితి తెలుసుకోవాలంటే నేరుగా 1100 కి కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన టిడిపి నాయకులు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 16.** స్థానిక పెద్దగూడెం కి చెందిన తోర్లపాటి తూటియ అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు కుటుంబాన్ని ఆదుకొని నేపథ్యంలో రెండు బస్తాల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్, భూ రెడ్డి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీస మానవత్వం అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ బాధలతో ఉన్నవారికి భరోసాగా నిలుస్తున్నామన్నారు. స్థానిక పార్టీ ఆధ్వర్యంలో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నామన్నారు. తమకు సహాయం చేసిన నాయకులకు మృతిని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సాలి రేగులయ్య, యువ నాయకులు దాసరి రత్న కుమార్ తదితరులు ఉన్నారు.

## గోపాలపురంలో ఘనంగా కార్తీక వన సమారాధన



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 16**
ఆహ్లాదకరమైన వాతావరణంలోవన సమారాధనలు చెయ్యడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్ చిన్ని అన్నారు. గోపాలపురం గ్రామ శివారులో చింతలపూడి, పాముల, మరపట్ల, వారా కుటుంబీకుల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గంగారత్నం చిన్ని దంపతులు మాట్లాడుతూ కార్తీక పుణ్య మాసంలో వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల బంధువులు అంతా ఒక చోట చేరి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. అంతా ఐక్యత తో కలిసి మెలసి ఆటలు పాటలు వంటి వాటి వల్ల ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పొందవచ్చు అన్నారు. ఇవి భక్తి ముక్తితో పాటు ఆప్యాయత అనురాగాలకు నిలయంగా ఉంటాయన్నారు. చింతలపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏట కార్తీకమాసంలో తమ కుటుంబీకుల ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. మా బంధువుల కుటుంబాలకు చెందిన సుమారు వందమంది వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ప్రతి ఒక్కరు తమకు వచ్చిన కళలను ప్రదర్శించి చూపరులను ఉత్తేజ పరుస్తారన్నారు. కార్యక్రమం ఆధ్యాంతం ఆడ మగ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆటపాటలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎర్రమ్మ రాజయ్య, చింతలపూడి శ్రీదేవి దుర్గారావు దంపతులు, మరపట్ల పోచమ్మ శ్రీనివాసరావు, వార సరోజినీ నాగేశ్వరరావు, పాముల రమణమ్మ తిరుపతిరావు, చింతలపూడి ఝాన్సీ రమణ దంపతులు, చిన్నారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శివునికి బిల్వార్చన







**అంబాజీపేట: పెన్ పవర్ నవంబర్ 16:**కార్తీక మాసం సందర్భంగా శివాలయాలు శివనామ స్మరణతోఅరు మ్రోగాయి. వేకువజాము నుండి అలయాలో భక్తులు పరమశివుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుల్లేటికుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అభినవ వ్యాఘ్రేశ్వర స్వామి వారి ఆలయం నందు స్వామివారికి శైవగమ విధానం ప్రకారం బిల్వార్చన పూజా కార్యక్రమం ఆలయం అర్చకులు వెలవలపల్లి వ్యాఘ్రి శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సీనియర్ పాత్రికేయుడు మధుసూదన్‌రావుకు ఘన సన్మానం

### 62 ఏళ్ల జర్నలిజం ప్రయాణం అందరికీ ఆదర్శం



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 16:**పవిత్ర కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధనలో సీనియర్ పాత్రికేయులు తంగిశెట్టి మధుసూదన్‌రావు కు ఘన సన్మానం లభించింది. 84 ఏళ్ల వయస్సులోనూ బాలదృఢత్వంతో, నిబద్ధతతో జర్నలిజం కొనసాగిస్తున్న ఆయన సేవలను పాల్గొన్నవారు ప్రశంసించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రావు మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో తన ప్రయాణం 62 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, అప్పటి నుండి విలువలు,నిజాయితీ, ధర్మబద్ధతలకు కట్టుబడి పత్రికారంగానికి సేవలందిస్తున్నా నన్నారు. ఈ వృత్తి తనకు అపారమైన సంతృప్తి ఇచ్చిందని, సమాజానికి అద్దం పట్టే విధంగా తన కలం నడిపే అవకాశం కొల్పినందుకు పత్రికారంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్టీక వన సమారాధనలో కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ, గుండు శ్రీనివాసరావు, బిందాన సురేష్ తదితరులు పాల్గొని మధుసూదన్‌రావు సేవలను కొనియాడారు. సమాజానికి, పత్రికారంగానికి శ్రద్ధతో పనిచేస్తూ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తున్న సీనియర్ జర్నలిస్టుగా మధుసూదన్‌రావు గుర్తింపు పొందారు.

## కొత్తపాలెం అండర్‌పాస్‌వే వద్ద గోతులు పూడ్చివేత



**స్థానికుల సమస్యల పరిష్కారానికి ముందడుగు**

**బోడ్డేటి విజయ్‌కుమార్ ఆర్థిక సహాయంతో గోతుల పూడ్చివేతలు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16 :** జివిఎంసి 89వ వార్డు, గోపాలపట్నం, కొత్తపాలెం ప్రాంతంలోని అండర్‌పాస్ వే ఇటీవల భారీ గోతులతో ప్రమాదకరస్థితికి చేరుకున్న విషయం తెలిసిందే. ప్రతిరోజూ ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, స్థానిక ప్రజలు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం ఆలస్యమైంది. ఇలాంటి పరిస్థితుల్లో వార్డు టిడిపి అధ్యక్షుడు విజయ్‌కుమార్ స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ద్వారా రహదారి పునరుద్ధరణకు పునాది వేశారు. ఆయన సహకారంతో, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దాడి సురేష్ ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, ఊరి పెద్దలు, ప్రజల సమన్వయంతో గోతుల పూడ్చివేత పనులు చేపట్టారు. సకాలంలో నిర్ణయం తీసుకోవడంతో అండర్‌పాస్ వే మార్గం తిరిగి సాఫీగా మారింది.

ఈ మరమ్మత్తు పనుల ఫలితంగా కొత్తపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రయాణ సమస్యలు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు, అత్యవసర సేవలకు వెళ్తున్న వాహనాలు ఇబ్బందులు లేకుండా రవాణా కొనసాగించగలుగుతున్నాయి. స్థానిక ప్రజలు ఈ చర్యను అభినందిస్తూ, ప్రజాభివృద్ధి కోసం రాజకీయ భేదాలు పక్కనబెట్టి కలిసి పనిచేయడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా రహదారుల పర్యవేక్షణను అధికారులు క్రమం తప్పకుండా నిర్వహించాలని వారు కోరుతున్నారు. ప్రజల సహకారంతో, స్థానిక నాయకుల చొరవతో చేపట్టిన గోతుల పూడ్చివేత పనులు గోపాలపట్నం వార్డు అభివృద్ధికి ఒక చిన్న కార్యక్రమమే కానీ ముఖ్యమైన అడుగుగా నిలిచాయి.

## ప్రధాన ఉపాధ్యాయులకు భారంగా మారిన వసతి గృహాల మరుగుదొడ్ల నిర్వహణ

**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 16 :** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతిగృహాలలో మరుగుదొడ్ల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వసతి గృహాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, ఉన్న మరుగుదొడ్లకు సంబంధించి సెప్టిక్ ట్యాంక్ తరచూ నిండిపోవడంతో దీనిని క్లియర్ చేయడం కోసం ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారుతుందని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క సెప్టిక్ ట్యాంక్ కు 3500 రూపాయలు చెల్లించవలసి వస్తుందని అంటున్నారు. ఒక్క సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయడానికి ఏడూ, ఎనిమిది ట్యాంకర్లు అవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. దీనికి ఏ విధమైన గ్రాంట్ లు లేవని, డిప్యూటీ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు భరించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రుడ్లు, చిక్కీలు, వెజిటేబుల్స్, నిత్యవసర వస్తువులు టెండర్ల ద్వారా సరఫరా చేసినట్లే, సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేయడానికి టెండర్లను ఖరారు చేస్తే ఉపాధ్యాయులపై భారం తప్పుతుందని, ఉపాధ్యాయుల తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గిరిజన సంక్షేమ అధికారులు స్పందించి సెప్టిక్ ట్యాంక్ లను సుబ్రపరచడానికి టెండర్లను ఆహ్వానించాలని



ప్రధానోపాధ్యాయులు కోరుచున్నారు.

## జగపతినగరంలో ఘనంగా ఏకాహం





**కిర్లంపూడి,పెన్ పవర్,నవంబర్16:**కిర్లంపూడి మండలం జగపతినగరం కాపుల రామాలయంలో ఏకాహం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకాహం కార్యక్రమంలో జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి గ్రామాలకు చెందిన పలు భజన సంఘాల సభ్యులు పాల్గొని ఆలపించిన భక్తిగీతాలు ఎంతగానో అకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ముఖ్యఅతిధిగా పాల్గొని భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు ఆలకించడమేకాకుండ, భజనమండలి సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఇటువంటి అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో భక్తిభావం కలిగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల రామాలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉసిరి చెట్టుకిపూజలు చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి, సువర్ణ రాజు







**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 16.** కార్తీకమాసం నీ పురస్కరించుకొని ద్వారకాతిరుమల లోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశమన్నారు. దేశంలోని ప్రజలు ప్రతి పుణ్య కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. కార్తీకమాసంలో కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇచ్చిందన్నారు. పార్టీలకు అతీతంగా జరిగే ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ భగవంతునిపై భక్తులు కలిగి ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఉసిరి చెట్టు వద్ద పూజలు చేసి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ఇరువురు నాయకులను కాపు సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిలుకూరు ఫణి, తరగల్ల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు అద్దంకి శేఖర్, సుధాకర్ రావు, కొత్తపల్లి హరిబాబు, ఉన్నమట్ల సత్య కిరణ్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి

* రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి



**రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 16:**
సబ్సిడీపై అందజేస్తున్న చేప పిల్లల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి అన్నారు ఆదివారం రంపచోడవరం లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేశారు.
ప్రభుత్వ మత్స్య క్షేత్రముల, రంపచోడవరం, రాజఒమ్మంగి నుండి 100% రాయితీపై రైతులకు రాగండి రకం చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్యశాఖ అధికారి ఏ. అనిల్ కుమార్ , సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, శివసాయి, సత్యవతి, రైతులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో జాతీయ పత్రిక దినోత్సవం



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 16:-** చింతపల్లిలో జాతీయ పత్రిక దినోత్సవం ఏపీ యు డబ్ల్యు జె రాష్ట్ర నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ సోమ సుందర్, విశాలాంధ్ర సంపాదకులు రామారావు,చింతపల్లి మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బి.ఎల్. స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. నాగరాజు, ఎపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియే రాష్ట్ర కార్యదర్శి కిషోర్, చింతపల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు వి.దయానంద్, అధ్యక్షుడు డి.సతీష్, కార్యదర్శి పద్మరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వనరాజు, కార్యదర్శి అప్పలరాజు, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఏడి బాబు, నర్సీపట్నం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విజయ్, కొయ్యూరు జికే వీధి, జి మాడుగుల పాడేరు, హుకుంపేట పలువురు జర్నలిస్టులు జాతీయ పత్రిక దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

# అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పోలీస్ కమిషనర్





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16 :** జీవీఎంసీ 89వ వార్డు, గోపాలపట్నం, కొత్తపాలెం, భగత్ సింగ్ నగర్‌లోని శివాలయంలో నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమం ఈరోజు భక్తి–సేవా వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేకంగా విచ్చేసి పాల్గొన్నారు.
ఆయన సందర్శన సందర్భంగా ఆలయ కమిటీ అచారసంబ్రత పద్ధతిలో స్వాగతం పలికింది. కమిషనర్‌తో పాటు గోపాలపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు, ఇతర పోలీసు సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొని, సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. శివాలయంలో స్వయంగా భోజన పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించి భక్తులతో మాట్లాడారు.
అన్న సమారాధన కార్యక్రమం గురించి విశాఖ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంచుతాయని, ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక దినాల సందర్భంగా సామాజిక సేవలకు ముందుకు వచ్చే వారిని అభినందించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజలతో పాటు ఉంటుందని, శాంతి%–%భద్రతలతో పాటు సామాజిక సేవలో భాగమవడం తమకు ప్రీతికరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, వాలంటీర్లు భారీగా పాల్గొన్నారు. అన్నసంతర్పణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మహోత్సవం వేడుక


ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన నాయకులు బెహరా భాస్కర్ రావు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16 :** జీవీఎంసీ 92వ వార్డు, ఆర్.ఆర్.వీ.పురంలోని ప్రసిద్ధ శ్రీ ఉమా నీలకంఠేశ్వర ఆలయంలో కార్తీక మాస మహోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు బెహరా భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు జరిపి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం భాస్కరరావు దేవాలయంలో జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం అందించారు.
కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. భక్తులు దీపాలంకరణలు, ప్రత్యేక దేవతా సేవలు, హరినామసంకీర్తనలు నిర్వహించగా, ఆలయ నిర్వాహకులు భక్తుల సదుపాయాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు అక్కిరెడ్డి నాగరాజు, గొర్లె వాసు చిట్టిబాబు, గొన్నా బత్తులరాజు, జుత్తాడ చంద్రశేఖర్, జి. కన్నారావు, నర్సింగరావు, ఆకుల రమణ, ఐ.ఈశ్వరరావు పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. వారితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కూడా భారీ సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.
స్థానిక జనసేన నాయకులు మాట్లాడుతూ, కార్తీక మాసంలో దేవాలయాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మికంగా పునీతులవుతున్నారని తెలిపారు. కార్తీక మాస మహోత్సవం కారణంగా వార్డు మొత్తం పండుగ వాతావరణంతో నిండిపోగా, వచ్చే రోజుల్లో మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

# జనసేన నాయకుడు పోలిశెట్టి చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



ఎన్నారై యువనేత దేగల నాగేంద్ర ప్రత్యేక ఏర్పాట్లు



**కాజులూరు , పెన్ పవర్,నవంబర్ 16:**రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం గొల్లపాలెం తిరుమల ఫంక్షన్ హాల్‌లో అత్యంత ఘనంగా జరిగాయి. బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి ఆధ్వర్యంలో, ఎన్నారై జనసేన యువనేత దేగల నాగేంద్ర ప్రత్యేక ఏర్పాట్లతో ఈ వేడుక పెద్ద ఎత్తున నిర్వహించబడింది. భారీ బాణాసంచా మధ్య, జనసేన కార్యకర్తలు – నాయకుల నడుమ పోలిశెట్టి చంద్రశేఖర్ భారీ కేక్ కట్ చేసి, అనంతరం భోజన విందు ఏర్పాటు చేశారు. హాల్ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ జనసేన అభిమానులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. పోలిశెట్టిని ఘనగజమాలతో సత్కరించడం వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ
"దేగల నాగేంద్ర ఎక్కడ ఉన్నా, తన టీంను ఏకం చేసి నా పుట్టినరోజును ఇంత భారీ స్థాయిలో నిర్వహించటం హృదయాన్ని హత్తుకుంది. హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల తిరుమలవేణి, బోండా వెంకన్న, తోట కృష్ణ,కూనపు రెడ్డి శివకృష్ణ,సలాది పుష్పవతి, వడ్డీ శ్రీనివాస్, ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి, అంగర కృష్ణ, బొండా నరసింహనాయుడు, నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, డీసీ లకాని కృష్ణ చైతన్య, నాగేశ్వరరావు,వనుంఈశ్వరరావు, గరగ రాంబాబు, శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, వనమాడి శ్రీను, కూటమి నాయకులు తదితరులు భారీగా పాల్గొని చంద్రశేఖర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్లపాలెం ఫంక్షన్ హాల్‌లో జనసేన జెండాలు, నినాదాలు మార్మోగి ఈ వేడుక జనసేన కుటుంబ సమాగమంలా మారింది.

# జీవీఎంసీ 92 వార్డ్ రైతు బజార్‌లో ప్రభుత్వ విప్ గణబాబు పర్యటన






**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16 :** జీవీఎంసీ 92వ వార్డు, గోపాలపట్నం రైతు బజార్‌లో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం పర్యటించారు. రైతులను నేరుగా కలిసిన ఆయన, వారి సమస్యలు, అవసరాలు, మార్కెట్ సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.
పర్యటనలో భాగంగా, రైతు బజార్‌కు వచ్చే ప్రధాన మార్గాలు, పార్కింగ్ ఏరియా, హాస్పిటల్‌కి వెళ్లే రహదారి వంటి కీలక ప్రాంతాలను ఆయన గమనించారు. ఈ మార్గాల్లో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు, వినియోగదారులకు మరింత సౌకర్యాలు అందించే దిశగా అవసరమైన అభివృద్ధి పనులను తక్షణం ప్రారంభించాలని ఆయన సూచించారు. అలాగే, రహదారి శుభ్రత, షెడ్ల మరమ్మతులు, పార్కింగ్ వ్యవస్థ బలోపేతం, మార్కెట్‌లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.
ఈ సందర్భంగా విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యలమంచిలి అపమా ప్రసాద్, మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస కిరణ్, వైస్ చైర్మన్ వెంకుమహంతి చంద్రశేఖర్, అలాగే కూటమి నేతలు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మార్కెట్ పరిసరాలను పరిశీలించి, రైతులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రభుత్వ విప్ గణబాబు పర్యటనతో రైతు బజార్ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయని అధికారులు తెలిపారు.



# చంద్రబాబు, లోకేష్ విజన్ ఫలితాలే పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్




మీడియా సమావేశం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16 :** గోపాలపట్నం, విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వాతావరణం మళ్లీ పుంజుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.

**పెట్టుబడులు రాబట్టేది దూరదృష్టి నాయకత్వమే..**
కూటమీ ప్రభుత్వం ఆవిర్భవించిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల పట్ల విశ్వాసం పునరుద్ధరించబడిందని గణబాబు పేర్కొన్నారు.
చంద్రబాబు గారి నాయకత్వంలోనే అంతర్జాతీయ, జాతీయ కంపెనీల నమ్మకం తిరిగి వస్తోంది. పెట్టుబడులు తెచ్చేది మాటలతో కాదు, దూరదృష్టి, ప్రణాళికతోనని వ్యాఖ్యానించారు.

**లోకేష్ వ్యూహాత్మక కృషికి ఫలితమే సీఐఐ సదస్సు..**
తాజాగా నిర్వహించిన సీఐఐ సదస్సు రాష్ట్రం పెట్టుబడి గమ్యస్థానంగా ముందుకు సాగుతున్నదానికి నిదర్శనమని గణబాబు అభిప్రాయపడ్డారు. లోకేష్ పని, ప్రణాళిక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పట్ల పరిశ్రమల ప్రపంచం ఆకర్షితమవుతోందని వివరించారు.

**జగన్ పాలనలో భయపడి వెళ్ళిన కంపెనీలు తిరిగి రాష్ట్రంలోకి..**
వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి విధానాలక భయపడి రాష్ట్రాన్ని విడిచిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, %ఆదీజ% వంటి సంస్థలు ఇప్పుడు తిరిగి రావడం రాష్ట్ర పెట్టుబడి వాతావరణం ఎలా మారిందో చూపుతోందని చెప్పారు.

**పెట్టుబడుల వికేంద్రీకరణ, రాష్ట్ర అభివృద్ధికి పునాది..**
రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రకు సమానంగా పెట్టుబడులు వెళ్లేలా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇదే వికేంద్రీకరణకు నిదర్శనం" అని గణబాబు అన్నారు. రాయలసీమలో పవర్, రీన్యూవబుల్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలు వేగంగా వృద్ధిచెందుతుండగా, కోస్తాంధ్రలో పోర్ట్–ఆధారిత పరిశ్రమలు, పెట్రోకెమికల్స్, ఆక్వా రంగాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రలో ఐటి, ఏఐ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు ప్రాధాన్యత పొందాయని చెప్పారు.

**విశాఖలో సదస్సుపెట్టుబడులు రాష్ట్రమంతటికి..**
సదస్సు విశాఖలో జరిగినా, పెట్టుబడులు మాత్రం అన్ని జిల్లాలకు సమానంగా వెళ్లేలా సీఎం, మంత్రి కృషి చేశారు. ఇదే నిజమైన అభివృద్ధి దిశని పేర్కొన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్..**
ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్‌లను ఏర్పాటు చేసి, "ఇంటికో పారిశ్రామికవేత్త" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని వివరించారు.

**హైదరాబాద్‌ను ఐటి మ్యాప్‌లో పెట్టింది చంద్రబాబునే..**
పూర్వంలో హైదరాబాద్‌ను జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలతో ప్రపంచ టెక్ మ్యాప్‌పై నిలిపింది చంద్రబాబేనని గణబాబు స్పష్టం చేశారు. ఇప్పుడు అదే దిశగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు" అని తెలిపారు. ఈ మీడియా సమావేశానికి 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, కంపర ఆనంద్, శరగడం అరుణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# వికసిత్ భారత్ స్వర్ణ ఆంధ్ర లక్ష్యాల్లో ఇంజనీర్ల పాత్ర కీలకం లంకా దినకర్






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 16** :విశాఖపట్నం దొండపర్తిలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో నిర్వహించి న చార్టర్డ్ ఇంజనీర్లు వాల్యూయర్స్ విశాఖప ట్నం ఆర్థిక కారిడార్ సమావేశం లో వికసిత్ భారత్ స్వర్ణ ఆంధ్ర ఇరవై సూత్రాల కార్యక్రమా ల అమలు చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు, వా ల్యూయర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాధులు, అభివృద్ధికి మార్గదర్శకులు అని ఆయన పేర్కొ న్నారు.ప్రతి ప్రాజెక్టు, ప్రతి ఆస్తి, ప్రతి పెట్టుబడి వెనుక ఇంజనీర్ల నైపుణ్యం, బాధ్యత, నైతికతే ఉన్నత అభివృద్ధికి హామీ అని దినకర్ అన్నారు. వికసిత్ భారత్ ఏ2047 సాధనలో విశాఖప ట్నం 40% వృద్ధి వాటా కలిగిన ఆర్థిక శక్తికేంద్రం గా ఎదుగుతుండగా, ఇంజనీర్ల పాత్ర మరింత కీలకమవుతుందన్నారు.సాంకేతిక పురోగతిపై మాట్లాడుతూ ఎ %×%, జి ఐ ఎస్ మ్యాపింగ్, డ్రోన్ ఇన్స్పెక్షన్స్, డిజిటల్ ట్విన్స్, 3%ఐ% మోడలింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు ఇక భవిష్యత్ సాధనాలు కావుబీ ఇవే నేటి అవసరాలు. సాంకే తికతను నైతికంగా ఉపయోగించే నిపుణులే నిజమైన అభివృద్ధి నిర్మాతలు అన్నారు.
విశాఖపట్నం లాజిస్టిక్స్, ఫార్మా, ఇన్నోవేషన్, ఎనర్జీ, డిఫెన్స్, బ్లూ ఎకానమీ రంగాల్లో కీలక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని గుర్తుచేసి
ఇంజనీర్లు వాల్యూయేషన్ వ్యవస్థలో నైతికతకు మార్గదర్శకులుగా, యువ ఇంజనీర్లకు మార్గనిర్దే శకులుగా, ప్రభుత్వం పరిశ్రమలకు విశ్వసనీయ భాగస్వాములుగా నిలవాలి. మీ ప్రతిభ ఈ ప్రాం త అభివృద్ధికి ఇంధనం కావాలి” అని దినకర్ పిలుపునిచ్చారు.స్వర్ణ ఆంధ్రకు దేశాన్ని, వికసిత్ భారత్‌కు ప్రపంచాన్ని ప్రేరేపించే శక్తి ఇవ్వాలంటే నైపుణ్యం, సమర్థత, నిబద్ధత ఏకకాలంలో పని చేయాలి అని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్థ బ్రాంచ్ ఛైర్మన్ కేవీ రామమోహనరావు, సెక్రటరీ చల్లా సురేష్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజినల్ మేనేజర్ రవికుమార్ గుప్తా సహా పలువురు పాల్గొన్నారు.

## ఆరిలోవలో షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన

కార్యక్రమానికి సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 16** :ఆరిలోవ: 35వ వార్డు పరిధిలోని ఆరిలోవ సాయిబాబా దేవాలయం వద్ద నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రత్యేక అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు.35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, జనసే న పార్టీ నేత పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కాం ప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.
ఈ కార్యక్రమానికి టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షు లు బాబ్జి, 39వ వార్డు కార్పొరేటర్ సాదిక్, కూటమి నాయకులు సతీష్ పొన్నం, రఘు, జగన్, లక్ష్మణ్, శ్రీను, రామకృష్ణ, శ్రీధర్, రాజు, మంగరాజు తదితరులు హాజరయ్యారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లో భాగం గా నూతన బోర్ ఏర్పాటు





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 16** :పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ లక్ష్మీపురం శ్రీ సత్య సాయి బాబా మందిరం సమీపంలో నూతనంగా బోర్ ఏర్పాటు చేశారు . ఈ బోర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిందని . అందులో భాగంగా బాబా గుడి సమీపంలో జీవీఎంసీ నిధులతో ఒక బోర్ వెయ్యడం జరిగిందని. నవంబర్ 23వ తారీకున జరగబోయే జయంతి వేడుకల్లో వార్డ్ ప్రజలందరూ పాల్గొని బాబా కృపకు బాధ్యతలు అవుతారని. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, చొప్ప నూకరాజు, బొడ్డేటి దేముళ్ళు,గండేపల్లి రాము, మాటూరి రాము, కర్రి కృష్ణ,ఆదినారాయణ, రాంబాబు నాగేశ్వరావు, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌ను సన్మానించిన జీకే వీధి విలేకరులు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్16**:అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో జరిగిన పునఃచరణ శిక్షణ తరగతుల అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆలపాటి సురేష్ కుమార్‌ను గూడెం కొత్త వీధి మండల విలేకరులు శనివారం ఘనంగా సన్మానించారు.గిరిజన ప్రాంత విలేకరుల కోసం రెండు రోజులపాటు సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పునఃచరణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా సురేష్ కుమార్ సేవలను ప్రశంసిస్తూ జీకే వీధి విలేకరులు అభినందనలు తెలిపారు.అదే కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్చిఎల్ స్వామి, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్తిబాబు, చింతపల్లి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వనరాజు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దయానందును కూడా జీకే వీధి విలేకరులు సన్మానించారు. సత్కార కార్యక్రమంలో జీకే విలేకరులు సాయం రమణ, సురకత్తి లక్ష్మణ్ బాబు, మాదిరి చంటిబాబు, సాగిన లక్ష్మణరావు, గబులంగి హనుమంతరావు, సమిరెడ్డి విజయ్, సాగిన శివకుమార్, బంది ధారా మల్లేశ్వరరావు, గెమ్మెల చిన్నారావు, బత్తుల తారకరాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సంస్థల సేవలు గొప్పవి:-సీపీ శంకబ్రత బాగ్చీ





**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 16** త్రాగునీరు,విద్య,వైద్య రంగాల్లో సత్యసాయి ట్రస్టు చేస్తున్న సేవలు ఆమోఘమని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ అన్నారు.సత్యసాయి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు పెదగంట్యాడ సమీపం వెంపళ్ళ నగర్ లో పెదగంట్యాడ సమితి,వెంపళ్ళ నగర్ భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 400 మంది నారాయణులకు 40 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవ అన్నది సత్యసాయి ఆలోచన విధానం నుంచి పుట్టుకొచ్చి%శీ%దన్నారు.ఆయన చూపిన మార్గంలో దేశవ్యాప్తంగా ఉన్న సత్యసాయి భక్తులు పేదలకు అనేక సేవలు అందించారని కొనియాడారు.ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావాలు,సేవా లక్షణాలు కలిగినప్పుడే సమాజం అభివృద్ధి వైపు వెళ్తుందని అన్నారు.మానవ సేవ అన్నింటికన్నా గొప్పదని పేర్కొన్నారు.శంకర్ సాయిరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరామయ్య,కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి,చందు,టీడీపీ నేత పల్లా రమణ,సిఐలు శ్రీనివాస్,కామేశ్వరరావు,సమితి కన్వీనర్ బీరా బాబూరావు,భజన మండలి కన్వీనర్ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 91వ వార్డ్ లక్ష్మీనగర్లో మాదిగ వెల్ఫేర్ కొత్త అసోసియేషన్

నూతన కార్యవర్గాన్ని ఆత్మీయంగా అభినందించిన ప్రభుత్వ విప్ గణబాబు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16** : జీవీఎంసీ 91వ వార్డ్, లక్ష్మీనగర్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఈ రోజు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొత్తగా అసోసియేషన్ ఏర్పడిన కార్యవర్గం చేపట్టబోయే కార్యక్రమాలు, సామాజిక సేవ, మాదిగ సమాజానికి సంబంధించిన అభివృద్ధి చర్యలపై గణబాబుతో ఈ సందర్భంగా విస్తృతంగా చర్చ జరిగింది. కార్యవర్గ సభ్యులను అభినందించిన గణబాబు, సమాజ అభ్యున్నతి కోసం అసోసియేషన్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అలజంగి శ్రీను, రేజేటి చిన్న, పాలాసపల్లి రమేష్, పిల్లి రాము, భోగి రమేష్, ఆదినారాయణ, శ్రీను ఠక్క, సునీత, సూరయ్య తదితరులు పాల్గొన్నారు. సభ్యులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వార్డ్ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ప్రభుత్వ విప్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సానుకూల వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# కార్తీకమాస శోభతో నిండిన పుణ్యదినమైన ఈ రోజు





భక్తులకు అన్నసంతర్పణ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 16** : స్థానిక పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం శ్రీ చంద్ర మౌళేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.
కార్యక్రమం ప్రారంభమైన వెంటనే ఆలయ వాతావరణం భక్తిజనులతో కళకళలాడింది. భక్తుల వరుసలను పరిశీలిస్తూ, స్వయంగా తన చేతులమీదుగా అన్నప్రసాదాలు పంచి వారికి ఆశీస్సులు అందించడం ద్వారా గణబాబు వినమ్రతను చాటుకున్నారు. భక్తులు కూడా ఆయన సేవాభావాన్ని అభినందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ కార్తీకమాస శివసన్నిధిలో జరుపుకునే ప్రతి సేవా కార్యక్రమం భావన, భక్తిని మరింత బలపరుస్తుంది. భక్తులకు అన్నసేవ చేయడం మహా పుణ్యకార్యం” అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, సేవాదళాలు మరియు విశేషంగా భారీ సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్తీకమాస శోభను మరింత అందంగా మలిచిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమం భక్తుల్లో ఆనందాన్ని నింపి, దేవస్థానం వాతావరణాన్ని మరింత భక్తిమయం చేసింది.


# తెలంగాణలోనూ పెట్టుబడులకు దారులు.. ముహూర్తం పెట్టారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రభుత్వం దూసుకుపోతోంది. ఇంటా–బయటా కూడా పెట్టుబడులు దూసుకు వస్తోంది. దేశ, విదేశాల్లో తిరిగి పెట్టుబడులు తీసుకురావడంతోపాటు.. విశాఖలో తాజాగా నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా కూడా చంద్రబాబు తన కలను సాకారం చేస్తున్నారు. ఇదిలా వుంటే.. పెట్టుబడుల విషయంలో ఏపీతో పోటీ పడుతూ.. తెలంగాణ సర్కారు కూడా ఈ దిశగా పరుగులు పెడుతోంది. దీనికి సంబంధించి తాజాగా హైదరాబాద్ వేదికగా గ్లోబల్ సదస్సుకు శ్రీకారం చుట్టింది.వచ్చే నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ప్రధాన ఉద్దేశం పెట్టుబడులను ఆహ్వానించడం.. ఆకర్షించడమే. దీనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారు. ఇటీవల ఆయన ఢిల్లీలో పర్యటించి పెట్టుబడులకు సానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారు అనేక మందిని కూడా ఆహ్వానించారు. అయితే.. విశాఖలో నిర్వహించిన సీఐఐ సదస్సు స్థాయిలో కాకున్నా.. దాదాపు అదే రేంజ్‌లో అయితే నిర్వహించాలని నిర్ణయించారు.

1300 మంది విదేశీ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను ఈ సదస్సుకు ఆహ్వానించారు. హైదరాబాద్ శివారులోని ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో నిర్వహించే ఈ సదస్సుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా 50 నుంచి లక్ష కోట్ల రూపాయల వరకు పెట్టుబడులను ఆహ్వానించాలన్నది ఈ సదస్సు కీలక లక్ష్యంగా ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఈ సదస్సు ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకు కూడా పెద్ద పీట వేయనున్నారు.'తెలంగాణ విజన్ డాక్యుమెంట్'ను ఈ వేదికగానే ఆవిష్కరించనున్నారు. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక స్థాయికి చేర్చాలన్న లక్ష్యాన్ని ఇప్పటికే ప్రతిపాదిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దానిని సాకారం చేసుకునేందుకు పెట్టుబడులను గమ్యస్థానంగా ఎంచుకున్నారు. రెండు రోజుల సమ్మిట్‌లో సుమారు 70కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. మరి ఏమేరకు సీఎం ఆశలు నెరవేరుతాయో చూడాలి.

# తమిళనాడుకు షాక్ ఇచ్చిన చంద్రబాబు.. అసలు ఏం జరిగిందో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** పెట్టుబడుల ఆకర్షణ, కొత్త పరిశ్రమల ఏర్పాటులో పొరుగు రాష్ట్రాలతో కూటమి ప్రభుత్వం పోటీపడుతోంది. ఐటీ అనుబంధ రంగ పరిశ్రమలను కర్ణాటక రాజధాని బెంగళూరు నుంచి విశాఖకు తన్నుకుపోయేలా మంత్రి లోకేశ్ పావులు కదుపుతున్నారు. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదేవిధమైన చర్యలతో మరో పొరుగు రాష్ట్రం తమిళనాడుకు ఝలక్ ఇచ్చారు. చంద్రబాబు చాకచక్యంతో పావులు కదిపి సౌత్ కొరియాకు చెందిన ప్రముఖ షూ తయారీ సంస్థ హ్వాసెంగ్ ను తన సొంత నియోజకవర్గం కుప్పం తీసుకువచ్చారు. సౌత్ కొరియా సంస్థ హ్వాసెంగ్ నాన్ – లెదర్ షూలు తయారు చేస్తుంది. గ్లోబెల్ బ్రాండ్లు అయిన %చీఱనివ,ాాంఱుుం% షూలను ఈ సంస్థే తయారు చేస్తుంది. ఏడాదికి దాదాపు 20 మిలియన్ షూల తయారీ సామర్థ్యం ఉన్న ప్లాంట్ ను మన దేశంలో ఏర్పాటు చేయాలని భావించిన హ్వాసెంగ్ సంస్థ యాజమాన్యం ముందు తమిళనాడు ప్రభుత్వాన్ని సంప్రదించింది. ఆగస్టు నెలలో దీనికి సంబంధించిన ఎంవోయూ కూడా కుదుర్చుకుంది. అయితే ఇటీవల కాలంలో కొత్త పరిశ్రమలకు అనుమతులు, ప్రోత్సాహకాలు ఇవ్వడంలో దూకుడు మీదున్న కూటమి ప్రభుత్వం హ్వాసెంగ్ సంస్థను ఏపీకి తీసుకువచ్చేలా పావులు కదిపి సక్సెస్ అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో తమిళనాడులో ప్లాంట్ ఏర్పాటు చేయాలన్న తన నిర్ణయాన్ని హ్వాసెంగ్ మార్చుకుంది. తమిళనాడుకు సమీపంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలో ప్లాంట్ స్థాపనకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుంది. సుమారు 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో 20 వేల మందికి ఉపాధి కల్పించే హ్వాసెంగ్ కంపెనీ కుప్పం రావడంపై స్థానికుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. చెన్నై, బెంగళూరు వంటి మెట్రో నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల కుప్పంలో ప్లాంట్ ఏర్పాటు తమిళనాడు కన్నా బెటర్ అన్న ఆలోచనతో హ్వాసెంగ్ తమ నిర్ణయం మార్చుకున్నట్లు చెబుతున్నారు.హ్వాసెంగ్ కంపెనీ నిర్మాణానికి కుప్పం నియోజకవర్గంలో రెండు గ్రామాల పరిధిలో వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించేందుకు ముందుకొచ్చింది. పరిశ్రమ ఏర్పాటుకు తమిళనాడు, ఏపీ ఒకేలాంటి ప్రోత్సాహకాలు ప్రకటించినా, ఏపీ ఒక అడుగు ముందుకేసి రూపాయికే ఎకరా భూమి కేటాయించడంతో హ్వాసెంగ్ ఇటు మళ్లినట్లు చెబుతున్నారు. నిర్ణీత సమయంలోగా ప్లాంట్ నిర్మించి, ఉత్పత్తి ప్రారంభించాలన్న నిబంధనతో హ్వాసెంగ్ కు రూపాయికే భూమి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అంటున్నారు.

# మోదీ-చంద్రబాబు మధ్య సంబంధాలు.. సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని మోదీతో సంబంధాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికరంగా స్పందించారు. ప్రముఖ జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని మోదీతో గతంలో ఉన్న ఘర్షణలపై చంద్రబాబు ప్రశ్నలు ఎదుర్కొన్నారు. అయితే ఈ విషయంలో సీఎం ఇచ్చిన సమాధానం ఆకట్టుకుంది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్య విభేదాలు రావాలని కోరుకుంటున్న వారి రాజకీయ ప్రత్యర్థులకు ఇది సరైన సమాధానంగా వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాకుండా చంద్రబాబు వ్యాఖ్యలతో భవిష్యత్తులో ఇలాంటి ప్రశ్నలు మళ్లీ ఎదురయ్యే అవకాశం రాదని అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు విభేదించిన విషయం తెలిసిందే. మళ్లీ 2024 ఎన్నికల ముందు ఈ ఇద్దరు జట్టుకట్టి రికార్డు విజయాన్ని సాధించారు. కేంద్రంలో ప్రధాని మోదీ 3.0 ప్రభుత్వానికి బలమైన మద్దతుదారుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అవతరించారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న 16 మంది ఎంపీల బలంపై కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఆధారపడి వుంది. దీంతో మోదీపై ఒత్తిడి తెచ్చేలా చంద్రబాబు వ్యవహరిస్తారని జాతీయ స్థాయిలో అంతా ఊహించారు. కానీ, గత 18 నెలలుగా చంద్రబాబు తీరులో అలాంటి పద్ధతి కనిపించడం లేదు. ప్రధాని మోదీతో చాలా స్నేహపూర్వకంగా నడుచుకోడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా నేషనల్ మీడియా చానల్ కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని మోదీతో గతంలో కొనసాగిన ఘర్షణలపై క్లిష్టమైన ప్రశ్నను ఎదుర్కొన్నారు చంద్రబాబు. అయితే రాజకీయాల్లో తలపండిన ముఖ్యమంత్రి ఆ ప్రశ్నకు చాలా సింపుల్ గా సమాధానం చెప్పి తన చాణఖ్యాన్ని ప్రదర్శించారు. "మా మధ్య సంబంధాలు చాలా బాగున్నాయి. ఆంధ్రప్రదేశ్ కే కాదు.. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వం దేశానికే చాలా అవసరం" అంటూ చంద్రబాబు వెల్లడించారు. తమ మధ్య వ్యక్తిగతమైన వివాదాలు ఏవీ లేవని, తాను ఏ విషయమై ప్రశ్నించినా అది రాష్ట్రం కోసమేనంటూ చంద్రబాబు వివరణ ఇచ్చారు. తమ మధ్య సంబంధాలు ఇలానే కొనసాగుతాయని స్పష్టం చేశారు.


ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలతో చాలా మందికి ఉన్న అనుమానాలు తొలగిపోయాయని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు తీవ్రంగా విభేదించారు. 2014లో టీడీపీ–బీజేపీ పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో గెలిచాయి. అయితే అప్పట్లో జాతీయ స్థాయిలో బీజేపీకి సొంతంగా బలం ఉండటంతో ఏపీకి నిధులు కేటాయింపులో నిర్లక్ష్యం వహించిందని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేవారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంతోపాటు రాజధాని అమరావతికి ప్రత్యేక నిధులు ఇవ్వలేదని చంద్రబాబు అప్పట్లో కేంద్ర ప్రభుత్వంతో విభేదించారు.

దీంతో 2019లో టీడీపీ–బీజేపీ విడివిడిగా పోటీ చేశాయి. ఆ తర్వాత పరిణామాలతో 2024 ఎన్నికలకు ముందు ఈ రెండు పార్టీలు మళ్లీ కలిశాయి. ఇప్పుడు చంద్రబాబు పార్టీకి ఉన్న ఎంపీల బలమే కేంద్ర ప్రభుత్వానికి కీలకంగా మారింది. అయినప్పటికీ ఆయన ప్రధాని మోదీతో సన్నిహితంగా మెలుగుతున్నారు. దీనివల్ల 2024 ఎన్నికల తర్వాత కేంద్రం వైఖరి మారిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాజధాని అమరావతితోపాటు పలు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని అంటున్నారు.

# టీడీపీలో కొత్త రూల్స్.. ఎమ్మెల్యేలు ఎప్పుడు, ఏం చేయాలి? హైకమాండ్ టైంటేబుల్ ఇదే..

**హైదరాబాద్ పెన్ పవర్:** కూటమి ఎమ్మెల్యేల పనితీరుపై విమర్శలు పెరిగిపోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల పార్టీ కార్యాలయానికి చంద్రబాబు వెళ్లిన సమయంలో అందిన ఫిర్యాదులు, కేబినెట్ మీటింగులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విషయాలు, మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్ కు ఒకేరోజు 5 వేల ఫిర్యాదులు రావడాన్ని పరిగణనలోకి తీసుకున్న సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు తగిన దిశానిర్దేశం చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం తరఫున తాను, మంత్రులు ఎంతలా కష్టపడినా ఎమ్మెల్యేలు, ప్రజలకు మధ్య గ్యాప్ ఉంటే కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని భావించిన సీఎం.. ఎమ్మెల్యేల నిర్లక్ష్య ధోరణిని సరిదిద్దాలని డిసైడ్ అయ్యారని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యేలు ఎప్పుడు ఏం చేయాలన్న అంశమై పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎమ్మెల్యేలు కేడర్, ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం వల్ల సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని సీఎం భావిస్తున్నారు. దీంతో ఇకపై ఎమ్మెల్యేలు నిరంతం ప్రజల మధ్య ఉండటమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాల్లో వారు పూర్తిగా భాగస్వాములు అయ్యేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. కూటమికి చెందిన 164 మంది ఎమ్మెల్యేలు ఇకపై హైకమాండ్ చెప్పిన ప్రకారమే నడుచుకోవాల్సివుం టుందని సూచించారు. ఇప్పటికే మంత్రి లోకేశ్ సూచనల ప్రకారం ప్రతి శుక్రవారం నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ నిర్వహించాల్సివుంటుంది. దీనికి అదనంగా ప్రత్యేక టైంటేబుల్ రూపొందించి, ఎమ్మెల్యేలు ఆ ప్రకారం నడుచుకోవాలని ఆదేశాలు వెళ్లాయి.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ, అన్నా క్యాంటీన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ వంటివాటి పట్ల ఎమ్మెల్యేలు ఆసక్తి చూపడం లేదని ఫిర్యాదులు పెరిగిపోతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో 48 మంది ఎమ్మెల్యేలు ఆయా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం లేదని సీఎం దృష్టికి వెళ్లింది. ఇలా ఎమ్మెల్యేలు ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటే అసలుకే ఎసరు వస్తుందని



ఆగ్రహించిన సీఎం.. ఆయా ఎమ్మెల్యేల నుంచి వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని సూచించారు. అదే సమయంలో భవిష్యత్తులో ఈ పద్ధతి కొనసాగకూడదని పార్టీ యంత్రాంగానికి స్పష్టం చేశారు.దీంతో ఎమ్మెల్యేలు ఎప్పుడు ఏం చేయాలనే అంశమై పార్టీ స్పష్టమైన సూచనలతో టైంటేబుల్ తయారు చేశారు. ఈ ప్రకారం ఎమ్మెల్యేలు అందరూ ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో విధిగా పాల్గొనాల్సివుంటుంది. అదేవిధంగా పార్టీ యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచనలు వెళ్లాయి. ఆ తర్వాత 5వ తేదీన ప్రతి శాసనసభ్యుడు విధిగా నియోజకవర్గం పరిధిలో పాఠశాలను సందర్శించాల్సివుంటుంది. అక్కడ విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం, వసతి, బోధనాంశాలపై తెలుసుకోవాలి. ఆ తర్వాత 10వతేదీన అన్నా క్యాంటీన్లను తనిఖీ చేయాలి.

అన్నా క్యాంటీన్లలో పేదలకు అందుతున్న భోజనం, శుభ్రత, సిబ్బంది ప్రవర్తనపై తెలుసుకోవాల్సివుంటుందని పార్టీ కార్యాలయం నుంచి సమాచారం పంపారు. ఇక 15వ తేదీన ప్రభుత్వ ఆస్పత్రులను తనిఖీ చేయాలి. 20న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయాలి. 25న మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలి. ప్రజల సమస్యలు, ఉద్యోగుల పనితీరుపై ఆరా తీయాల్సివుంటుంది. ఇదే సమయంలో నెలలో ఏదేనా రోజు ఒక గ్రామాన్ని సందర్శించి ఇంటింటికీ తిరగాలి. అదేవిధంగా పల్లె నిద్ర చేయాల్సివుంటుంది. ఇలా ప్రతి ఎమ్మెల్యే పార్టీ ఆదేశాలను పాటిస్తుందీ లేనిదీ కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తారు. నిర్దేశిత సమయంలో నిర్ణయించిన కార్యక్రమం చేసిందీ? లేనిదీ కూడా కేంద్ర కార్యాలయానికి తెలియజేయాల్సి వుంటుంది. దీనిద్వారా ప్రజలతో ఎమ్మెల్యేలు నిరంతరం టచ్ లో ఉండేలా సీఎం చంద్రబాబు చూస్తున్నారని అంటున్నారు. ఫలితంగా ఎమ్మెల్యేల పనితీరులో మార్పులు వస్తాయని ఆశిస్తున్నారు.

# ప్లాన్ మార్చిన పవన్.. పిఠాపురంలో ఏం చేస్తున్నారంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ ఫ్యూచర్ పొలిటికల్ ప్లాన్ పై విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ్యుడిగా ఉన్న పవన్.. తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతోపాటు జనసేన పార్టీకి బలమైన పునాదులు వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం గోదావరి జిల్లాలను తన రాజకీయ క్షేత్రానికి కేంద్రంగా మార్చుకునేలా అడుగులు వేస్తున్నారని చర్చ జరుగుతోంది. ఇటీవల పవన్ తీసుకున్న నిర్ణయాలను గమనిస్తే.. ఆ ఫ్యూచర్ ప్లాన్ మారిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత ఎన్నికల్లో పిఠాపురం నుంచి గెలిచిన పవన్ ఇక్కడే శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుంటానని ప్రకటించారు. అయితే గెలిచి ఏడాదిన్నర అవుతున్నా, పవన్ పిఠాపురం చుట్టపు చూపుగానే వస్తున్నారని చెబుతున్నారు. పిఠాపురంలో ఇప్పటికీ ఆయన సొంత ఇల్లు నిర్మాణం పూర్తికాలేదు. గెలిచిన వెంటనే పిఠాపురంలో పవన్ సుమారు 18 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఇందులో తన ఇల్లుతోపాటు పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనులు కొనసాగుతున్నాయి. దీంతో పవన్ పిఠాపురం అప్పుడప్పుడు వచ్చి వెళ్లిపోతున్నారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ ఎక్కువగా రాజధాని అమరావతి నుంచి హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తున్నారు. వారంలో ఒక రోజు హైదరాబాద్ వెళుతున్న పవన్.. ఇకపై పిఠాపురం నియోజకవర్గానికి సమయం కేటాయించాలని చూస్తున్నారని అంటున్నారు.పిఠాపురంలో పవన్ కొన్న భూమికి అనుకునే మరో 3 ఎకరాల భూమిని సైతం పవన్ కొనుగోలు



చేయనున్నారని చర్చ జరుగుతోంది. ఇకపై తన రాజకీయానికి పిఠాపురమే కేంద్రం చేసుకోవాలని భావిస్తున్న పవన్.. కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా ఇక్కడ పార్టీ కార్యాలయంతోపాటు తనను కలిసేందుకు వచ్చే కార్యకర్తలకు మౌలిక వసతులు కూడా ఉండేలా వసతి గదులు నిర్మించాలని భావిస్తున్నారని చెబుతున్నారు. రానున్న రోజుల్లో పిఠాపురం, మంగళగిరిలో ఎక్కువ సమయం గడపాలన్న ఆలోచనతో ఉన్న పవన్... పిఠాపురంలో ఉన్నప్పుడు నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక గదులు, వారి వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారని అంటున్నారు.ఇలా పిఠాపురంలో అన్నిరకాలుగా కార్యాలయంతోపాటు కార్యకర్తల విడిది భవనాల నిర్మాణానికి పవన్ ప్రయత్నించడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని అంటున్నారు. గోదావరి జిల్లాల్లో జనసేనకు బలమైన సామాజికవర్గం మద్దతు ఉంది. ఈ బలం చెక్కుచెదరకుండా ఉండాలంటే ఆ వర్గం వారికి దగ్గరగా ఉండాలే సూచనలు వస్తున్నాయి. ఈ విషయంపై పవన్ కూడా ఏకీభవిస్తున్నారని అంటున్నారు. ఏ రకంగా చూసిన గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా ఉంటేనే కూటమి ప్రభుత్వం రెండు మూడు టర్ములు కొనసాగే పరిస్థితి ఉందని ఆయన భావిస్తున్నారు. ఇందుకోసం గోదావరి జిల్లాల్లో ఉన్న 32 నియోజకవర్గాల్లో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దీంతో పిఠాపురాన్ని తన రాజకీయ క్షేత్రానికి కేంద్రబిందువు చేసేలా పవన్ అడుగులు వేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.

# తొలి టెస్టులో ఘోర పరాజయం... డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్


- ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం
- 30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి
- 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపు
- డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా
- నాలుగో స్థానానికి పడిపోయిన భారత్
- కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025–27 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (%ూజు%) 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం. 124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది. వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్‌క్రమ్, అక్షర్‌ను కేశవ్



మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# సరిగ్గా ఆడకపోతే ఇలాంటి ఫలితాలే వస్తాయి: గంభీర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత జట్టు ఓటమిపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రంగా స్పందించాడు. ఓటమికి పిచ్‌ను కారణంగా చూపడాన్ని పూర్తిగా తోసిపుచ్చాడు. అసలు తప్పు పిచ్‌ది కాదని, భారత బ్యాటర్ల వైఫల్యమే ఓటమి కారణం అని స్పష్టం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ మాట్లాడుతూ, జట్టు ఓటమిపై అసంతృప్తిని వ్యక్తం చేశాడు. తాము ఎలాంటి పిచ్ కావాలని కోరామో, క్యురేటర్ సరిగ్గా అలాంటి పిచ్‌నే తయారు చేశాడని, అందుకు తాము సంతోషంగా ఉన్నామని తెలిపాడు. "మేం అడిగిన పిచ్ ఇదే. మాకు లభించిన వికెట్‌తో మేం సంతృప్తిగా ఉన్నాం. క్యురేటర్ మాకు చాలా సహాయం చేశాడు. ఇలాంటి పిచ్‌పై సరిగ్గా ఆడకపోతే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ఇది ఆటకు పనికిరాని వికెట్ ఏమీ కాదు. ఆటగాళ్ల టెక్నిక్, టెంపర్మెంట్‌ను పరీక్షించే వికెట్ ఇది. పటిష్టమైన డిఫెన్స్ ఉంటే ఇలాంటి పిచ్‌లపై కూడా పరుగులు సాధించవచ్చు" అని గంభీర్ విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం 123 పరుగులు సులభంగా ఛేదించాల్సిన లక్ష్యమే. పరుగులు చేయాలంటే సరైన మానసిక దృక్పథం ఉండాలి. సరిగ్గా ఆడనప్పుడు ఇలాంటి పరాజయాలు తప్పవు. ఈ పిచ్ లో ఎలాంటి దెయ్యాలు లేవు. అక్షర్ పటేల్, టెంబా బవుమా పరుగులు చేశారు కదా? అలాంటప్పుడు మన జట్టులోని మిగతా బ్యాటర్లు ఎందుకు విఫలమయ్యారు?" అని గంభీర్ ప్రశ్నించాడు. ఈ ఓటమికి ప్రధాన కారణం బ్యాటర్లలో మానసిక స్థైర్యం లోపించడమేనని తేల్చిచెప్పాడు. ఈ వికెట్‌పై ఎక్కువగా సీమర్లే వికెట్లు పడగొట్టారని గుర్తుచేశారు. ఇది కేవలం స్పిన్నర్లకు అనుకూలించిన పిచ్ కాదని, ఆటగాళ్ల మానసిక దృఢత్వాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని, నిలకడను సవాలు చేసే వికెట్ అని పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్, టెంబా బవుమా, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు పటిష్టమైన డిఫెన్స్‌తో ఆడారని, మిగతావారు ఆ స్ఫూర్తిని ప్రదర్శించలేకపోయారని గంభీర్ చురకలంటించాడు. అంతిమంగా, పిచ్‌పై నిందలు వేయకుండా, బ్యాటింగ్ వైఫల్యాలను అంగీకరించి, వాటిని సరిదిద్దుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించాడు.

# సౌతాఫ్రికాకు గోల్డెన్ లెగ్‌గా బవుమా.. 11 టెస్టుల్లో ఓటమి లేకుండా జైత్రయాత్ర




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమాను సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తూనే ఉంటారు. అతను ఆటకు పనికిరాడని.. కెప్టెన్సీ అనవసరంగా ఇచ్చారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఒకవేళ అతను ఆడకపోతే ట్రోల్స్, మీమ్స్ చేయడానికి రెడీగా ఉంటారు. 2023 వన్డే వరల్డ్ కప్ లో బవుమా చెత్త బ్యాటింగ్ తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. అయితే వీటన్నిటికీ బవుమా చెక్ పెట్టి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ను సౌతాఫ్రికాకు అందించాడు. 27 ఏళ్ళసఫారీ జట్టు ఐసీసీ టైటిల్ కరువు తీర్చిన బావుమా.. ఇండియాలో 15 ఏళ్ళ సౌతాఫ్రికాపై టెస్ట్ విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో బవుమా టెస్టుల్లో తన విజయాల పరంపరను కొనసాగిస్తున్నాడు. కోల్‌కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన తొలి టెస్టులో టీమిండియాపై విజయంతో టెస్టుల్లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా జైత్రయాత్ర కొనసాగుతోంది. ఓటమి లేని కెప్టెన్ గా తన రికార్డ్ కొనసాగిస్తున్నాడు. ఇప్పటివరకు ఓవరాల్ గా 11 టెస్టుల్లో కెప్టెన్సీ చేసిన ఈ సఫారీ కెప్టెన్ 10 విజయాలు.. ఒక డ్రా తో 90 శాతం పైగా విజయాలను సాధించాడు. క్రికెట్‌లో ఓటమి లేకుండా కెప్టెన్‌గా అత్యధిక విజయాలు సాధించిన అరుదైన రికార్డు బవుమా ఖాతాలోనే ఉంది. బవుమా తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ వార్విక్ ఆర్మ్‌స్ట్రాంగ్ రెండో స్థానంలో ఉన్నాడు. 1902–1921 మధ్య కాలంలో ఆర్మ్‌స్ట్రాంగ్ 10 టెస్ట్ మ్యాచ్ ల్లో కెప్టెన్ గా చేసి 8 విజయాలు, 2 డ్రాలతో బవుమా తర్వాత స్థానంలో ఉన్నాడు. టెస్ట్ ఛాంపియన్ షిప్ గెలవడంతో వార్విక్ ఆర్మ్‌స్ట్రాంగ్ రికార్డును బవుమా బ్రేక్ చేసి అగ్ర స్థానంలోకి దూసుకెళ్ళగా.. టీమిండియాపై విజయంపై తన రికార్డును మరింత పదిలం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో తన కెప్టెన్సీతో పాటు బవుమా బ్యాటింగ్ లోనూ అదరగొట్టాడు. రెండో ఇన్నింగ్స్ లో 55 పరుగులు చేసి సౌతాఫ్రికాకు విలువైన పరుగులను అందించాడు. బౌలింగ్ కు అనుకూలిస్తున్న పిచ్ పై తన దుర్భేధ్యమైన డిఫెన్స్ తో ఎంతో ఓపిగ్గా బ్యాటింగ్ చేశాడు. మ్యాచ్ మొత్తంలో బవుమాదే ఏకైక హాఫ్ సెంచరీ కావడం విశేషం. కోల్?కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ లో ముగిసిన ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో టీమిండియాపై విజయం సాధించింది. సఫారీ బౌలర్ల ధాటికి 124 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేయలేక 93 పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్ టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) పోరాటం జట్టు విజయానికి సరిపోలేదు. సౌతాఫ్రికా బౌలర్లలో హార్మర్ నాలుగు వికెట్లు పడగొట్టి విజయంలో కీలక పాత్ర పోషించాడు. జాన్సెన్, మహరాజ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. హార్మర్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.



క్లాసిక్ బ్లాక్ చీరలో నువేక్ష స్టన్స్

# 2025 లో డార్లింగ్ అలా సరిపెట్టాడు!



మూడేళ్లగా డార్లింగ్ ప్రభాస్ నుంచి క్రమం తప్పకుండా హీరోగా సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. 2022 లో -రాధేశ్యామ్ - 2023 లో -ఆదిపురుష్ -%సలార్ సీజ్ ఫైర్ - లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించారు. గత ఏడాది - కల్కి 2898 - తో ప్రేక్షకుల్ని ఏకంగా ఓ కొత్త లోకంలోకే తీసుకెళ్లారు. మరి 2025 సంగతేంటి? మరికొన్ని రోజుల్లో కొత్త ఏడాదికిలోకి అడుగు పెట్టబోతున్నాం? అలాంటి సమయంలో 2025 లో ఎలాంటి చిత్రాలతో డార్లింగ్ అలరించారు? ంఅంటే పెద్దగా హడావుడి లేకుండా సైలెంట్ గానే 2025ని ముగిస్తున్నట్లు కనిపిస్తోంది.

**మూడు సినిమాలతో అలా:** ఈ ఏడాది ప్రభాస్ గెస్ట్ పాత్రలకే పరిమితమయ్యారు. మంచు విష్ణు హీరోగా నటించిన %-%కన్నప్ప%-% లో ప్రభాస్ రుద్ర పాత్రలో కనిపించారు. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. కామియో పరంగా ప్రభాస్ కి ఈ సినిమా కలిసి రాలేదు. ఇటీవలే రిలీజ్ అయిన %-%మిరాయ్%-% లో మాత్రం వాయిస్ ఓవర్ ఇచ్చారు. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రభాస్ వాయిస్ ఓవర్ కూడా సినిమాకు కలిసొచ్చింది. తాజాగా %-%బాహుబలి ది ఎపిక్%-% తోనూ డార్లింగ్ థియేటర్లోకి వచ్చాడు.

**రిలీజ్ అవ్వాల్సిన సినిమా వాయిదా:** బాహుబలి - రెండు భాగాలను కలిపి ఒకే భాగంగా ఈ చిత్రం రిలీజ్ అవ్వడంతో డార్లింగ్ అభిమానులకు కొంతవరకు ఉపశమనం దొరికింది. సోలో రిలీజ్ లు లేని సమయంలో %-%బాహుబలి%-% రిలీజ్ అన్నది అభిమానులకు కాస్త దగ్గర చేసింది. అంతకు మించి 2025 లో డార్లింగ్ అభిమానులకు కొత్త సినిమా ట్రీట్ ఇచ్చిందంటూ ఏదీ లేదు. %-%ది రాజాసాబ్%-% మాత్రం ఇదే డాది రిలీజ్ చేయాలని చాలా ప్రయత్నాలు చేసారు కానీ సాధ్యపడలేదు. చిత్రీకరణ పూర్తయిన పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా రిలీజ్ అవ్వలేదు. అలాగే %-%పౌజీ%-% కూడా భారీ సినిమా కావడంతో? రిలీజ్ ఉండదని ముందు నుంచి క్లారిటీ ఉండనే ఉంది. అయితే 2026 లో మాత్రం అన్ని లెక్కలు సరి చేస్తాడు.

**లైన్ లో భారీ ప్రాజెక్ట్ లు:** బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో అలరించడం లాంఛనమే. జనవరి లో %-%రాజాసాబ్%-% రిలీజ్ అవుతుంది. అటుపై ఆరు నెలల గ్యాప్ లోనే %-%పౌజీ%-% కూడా రిలీజ్ అవుతంది. ఆగస్టు లో ఆ సినిమా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అదే ఏడాది ఆరంభంలో భారీ అంచనాల మధ్య %-%స్పిరిట్%-% కూడా మొదలవుతుంది. ఈ సినిమా రిలీజ్ కు మాత్రం సమయం పడుతుంది. కుదిరితే %-%కల్కి 2%-, -%సలార్ 2%-% ని కూడా ఇదే ఏడాది ప్రారంభిస్తారు. ఈ రెండు సినిమాల రిలీజ్ కు మాత్రం సమయం ఎక్కువగానే పడుతుంది.



రుక్మిణి ఫ్యాషన్ అలలను చూడండి

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com